Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699


# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU


ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 186 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

ఆదివారం, 1 - 3 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## తమిళనాడు, పుదుచ్చేరిలో మోదీ పర్యటన



**చెన్నై:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం రాత్రి చెన్నై బయలుదేరి వెళ్తున్నారు. తమిళనాడు, పుదుచ్చేరిలో మార్చి 1న పర్యటిస్తారు. పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. మదు రైలో జరిగే ఎన్డీయే ర్యాలీలో పాల్గొంటారు. తిరుప్పర కుంద్రంలోని అరుల్మిగు సుబ్రహ్మణ్య స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు జరుపుతారు. ప్రధానమంత్రి పర్యటన షెడ్యూల్ ప్రకారం పుదుచ్చేరిలో ఉదయం 11.45 గంటలకు పలు అభివృద్ధి ప్రాజెక్టులను ఆయన ప్రారంభిస్తారు. అనంతరం మదురై వెళ్తారు. మధ్యాహ్నం 3 గంటలకు అధికారిక కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. మోదీ పర్యటన సందర్భంగా బీజేపీ కార్యకర్తలు 'మోదీ కమ్స్ ఎన్డీయే విన్స్' పేరుతో యాష్ట్యాగ్ ప్రచారం చేపట్టారు. పుదుచ్చేరి పర్యటనలో మోదీ పలు అభివృద్ధి ప్రాజెక్టులను జాతికి అంకితం చేయనున్నారు. మౌలిక వసతుల కల్పన, పట్టణ సేవలు, పారిశ్రామికాభివృద్ధి, విద్య, హెల్త్‌కేర్ పటిష్టతకు రూ.2,700 కోట్లు విలువ చేసే పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. మదురైలో రూ.4,400 కోట్ల విలువైన మౌలిక వసతుల కల్పన ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించనున్నారు. ఎయిమ్స్ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. కుంభకోణం, ఏర్కాడ్, వెల్లూరులో మూడు కొత్త ఆకాశవాణి ఎఫ్ఎం రిలో ట్రాన్స్‌మిటర్లను, తమిళనాడులో పునర్నిర్మాణం జరిగిన ఎనిమిది రైల్వే స్టేషన్లను ప్రారంభిస్తారు. చెన్నై బీచ్–చెన్నై ఎగ్మోర్ ఫోర్త్ లేన్‌ను జాతికి అంకితం చేస్తారు. ఎన్డీయే ర్యాలీలో పాల్గొని ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 4 గంటలకు అరుల్మిగు సుబ్రహ్మణ్య స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు.

## కాకినాడ జిల్లా బాణసంచా పేలుళ్ల ఘటన.. పూర్తి నివేదిక ఇవ్వాలి.. అధికారులకు సీఎం ఆదేశాలు



**కాకినాడ జిల్లా, (రాజధాని వార్తలు):** కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలంలో బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. అయితే, వేట్లపాలెంలో బాణసంచా ప్రమాద స్థలిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వాహనంలో వేట్లపాలెం చేరుకున్నారు. బాణసంచా పేలుడు బాధిత కుటుంబాలను పరామర్శించారు. పేలుడు ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. పేలుడు ఘటన తీరును అధికారులు సీఎంకి వివరించారు. ఈ ఘటనపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు.

## తానా సేవలు అభినందనీయం : యార్లగడ్డ వెంకటరావు




**కృష్ణా జిల్లా, (రాజధాని వార్తలు):** తానా సేవలు అభినందనీయమని తెలుగుదేశం పార్టీ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు వ్యాఖ్యానించారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వ ర్యంలో రైతులకు సహాయంగా 'రైతు కోసం' కార్యక్రమాన్ని కృష్ణా జిల్లా, గన్నవరం నియోజకవర్గం, ఉంగుటూరు మండలం – పొనుకుమాడు గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు రూ.10 లక్షల విలువైన బ్యాటరీ ఆధారిత వ్యవసాయ స్ప్రేయర్లు, టార్పాలిన్‌లను 350 మంది రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని తానా కోశాధికారి రాజా కసుకుర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజలు ఇక్కడి రైతుల కోసం ముందుకు వచ్చి సహాయం చేయడం అభినందనీయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తానా సంస్థ చేస్తున్న సేవలను యార్లగడ్డ వెంకటరావు ప్రశంసించారు.

**తెలుగు ప్రజలకు సేవ చేయడమే తానా లక్ష్యం : రాజా కసుకుర్తి**

తానా సంస్థ ఎప్పుడూ తెలుగు ప్రజలకు సేవ చేయడాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తోందని తానా కోశాధికారి రాజా కసుకుర్తి పేర్కొన్నారు. రైతుల శ్రమ దేశానికి పునాది అని వివరించారు. రైతులకు ఉపయోగపడే విధంగా వ్యవసాయ పరికరాలు అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజల సహకారంతో ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా చేపడతామని చెప్పుకొచ్చారు. రైతులకు అవసరమైన సహాయం అందించేందుకు తానా ఎల్లప్పుడూ ముందుంటుందని రాజా కసుకుర్తి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తానా అధ్యక్షుడు డా.నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు, పొనుకుమాడు గ్రామ సహకార బ్యాంక్ అధ్యక్షుడు సుంకర రాజేశ్, గ్రామ మాజీ అధ్యక్షుడు సుంకర రాజేంద్ర ప్రసాద్, గ్రామ పెద్దలు అళ్ల సత్యనారాయణ, కొంజేటి సాంబశివరావు, ఇతర గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు తానా అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. బ్యాటరీ ఆధారిత స్ప్రేయర్లు వ్యవసాయ పనుల్లో రైతులకు ఎంతో ఉపయోగపడతాయని, టార్పాలిన్‌లు పంటను వర్షం, ఇతర వాతావరణ ప్రభావ పరిస్థితుల నుంచి రక్షించడంలో సహాయపడతాయని తెలిపారు. రైతులకు అండగా నిలిచి వ్యవసాయ రంగానికి సహకరించాలనే లక్ష్యంతో తానా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

## కాకినాడ జిల్లా బాణాసంచా పేలుళ్ల కారణాలపై విచారణ చేస్తున్నాం : పవన్ కల్యాణ్



**కాకినాడ జిల్లా, (రాజధాని వార్తలు):** కాకినాడ జిల్లాలో ఓ బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడులో 18 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటన సమయంలో 30 మంది కార్మికులు బాణసంచా కేంద్రంలో ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. అయితే ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని అన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన ఆయన విడుదల చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని పవన్ కల్యాణ్ భరోసా కల్పించారు. ఈ దురదృష్టకర ఘటన గురించి తెలియగానే కాకినాడ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకున్నానని అన్నారు. కాకినాడ కలెక్టర్, ఎస్పీ ఘటన స్థలంలో ఉండి పరిస్థితిని, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని చెప్పుకొచ్చారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం కాకినాడకు తరలించే ఏర్పాట్లు చేశారని తెలిపారు. బాణాసంచా తయారీ పరిశ్రమ నుంచి ఇంకా పేలుళ్లు వస్తున్నాయని అధికారులు తెలిపారన్నారు. ఈ పేలుళ్లకు కారణాలపై విచారణ చేస్తున్నామని అన్నారు. బాణాసంచా పరిశ్రమలపై అధికారులు ఎప్పటికప్పుడు నిఘా ఉంచి భద్రత చర్యలను తనిఖీ చేయాలని జిల్లా అధికారులను ఆదేశించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. పరిసర గ్రామాలకు పొగ అలుముకున్న క్రమంలో ఆయా గ్రామాల ప్రజలకు ధైర్యం చెప్పి, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. మంత్రి కందుల దుర్గేశ్, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌లను ఘటన స్థలానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం.. బస్సు-ట్రక్కు ఢీకొని ఆరుగురి మృతి




**రాజస్థాన్:** బలోత్రాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఒక ప్రైవేట్ స్లీపర్ బస్సు, ట్రక్కును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని బలోత్రా, బోధ్‌పూర్‌లోని ఆసు పత్రులకు తరలించారు. వారిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉందని అధికారులు పేర్కొన్నారు. ప్రమాద తీవ్రతకు బస్సు ముందు భాగం నుజ్జునుజ్జు అయ్యింది. ఈ దుర్ఘటన రాజస్థాన్‌లోని బలోత్రా జిల్లా కళ్యాణ్‌పుర పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం ఒక ప్రైవేట్ స్లీపర్ బస్సు జోధ్‌పూర్ నుంచి సాంచోర్‌కు బయలుదేరింది. బలోత్రా జిల్లా సర్వాడి గ్రామ సమీపంలో బస్సు డ్రైవర్ ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేసే ప్రయత్నం చేశాడు. అంతలోనే ఎదురుగా వస్తున్న ట్రక్కును ఢీకొట్టాడు. దీంతో బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసం అయ్యింది. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికులు అక్కడికక్కడే చనిపోయారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో క్షతగాత్రులను బస్సు నుంచి బయటకు తీసి ఆస్పత్రులకు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు.

## 'బ్లూ జెట్ హెల్త్ కేర్' ఔషధ పరిశ్రమకు మంత్రి లోకేశ్ శంకుస్థాపన




**అనకాపల్లి జిల్లా, (రాజధాని వార్తలు):** రాంబిల్లి మండలం సీతపాలెం సమీపంలో 'బ్లూ జెట్ హెల్త్ కేర్' ఔషధ తయారీ యూనిట్ ఏర్పాటుకు శంకుస్థాపన జరిగింది. మంత్రి నారా లోకేశ్ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కడుతున్నాయన్నారు. ఉత్తరాంధ్రలో మరో భారీ ఔషధ తయారీ పరిశ్రమకు శ్రీకారం జరిగిందని తెలిపారు. ఔషధ, ఆరోగ్య సంరక్షణ రంగంలో బ్లూజెట్ ప్రత్యేక గుర్తింపు కలిగి ఉందన్నారు లోకేశ్. ఈ పరిశ్రమకు ప్రభుత్వం 102.48 ఎకరాల భూమిని కేటాయించిందని చెప్పారు. మూడు దశల్లో అత్యంత వేగంగా ఫార్మా కంపెనీని నిర్మించనున్నారని తెలిపారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి లోకేశ్ వెల్లడించారు.

**1750 మందికి ఉద్యోగాలు..**

రూ. 2,300 కోట్ల వ్యయంతో ఔషధ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనున్నారు. మొత్తం 102.48 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం జరగనుంది. మూడు దశల్లో అత్యంత వేగంగా నిర్మాణాన్ని పూర్తి చేయనున్నారు. ఈ యూనిట్ ద్వారా సుమారు 1,750 మందికి బ్లూ జెట్ పరిశ్రమ ఉద్యోగాలను కల్పించనుంది.

## ఏపీలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు




**విజయనగరం, (రాజధాని వార్తలు):** చీపురుపల్లి సీహెచ్‌సీలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. శనివారం చీపురుపల్లి చేరుకున్న చంద్రబాబుకు మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు, అధికా రులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన సీహెచ్‌సీకి వెళ్లి.. అక్కడ విద్యార్థినిలతో ముచ్చటించారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ వల్ల గర్భాశయ క్యాన్సర్ బారిన పడకుండా ఉంటారని వివరించారు. సీఎం సమక్షంలో 14 ఏళ్ల వయసు గల విద్యార్థినిలకు ఏఎన్ఎమ్‌లు వ్యాక్సిన్ వేశారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఉపయోగాల గురించి విద్యార్థి నిలకు వివరించారు సీఎం చంద్రబాబు. క్యాన్సర్ రాకుండా రక్షణ కోసమే ఈ వ్యాక్సినేషన్ ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. సంజీవని కార్యక్రమంలో భాగంగా డిజిటల్ హెల్త్ రికార్డుల్లో వ్యాక్సినేషన్ డేటాను నమోదు చేయాలని సీఎం సూచించారు. ఆసుపత్రి ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే వైద్యశాలకి అడ్వైజరీ కమిటీని నియమించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలు చేశారు.


## కొత్త సీఎస్‌గా బాధ్యతలు చేపట్టిన సాయి ప్రసాద్




**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయిప్రసాద్ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత సీఎస్ కె.విజయానంద్ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సెక్రటేరియట్‌లోని పలువురు ఉన్నతాధికారులు, సిబ్బంది..కొత్త సీఎస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. 1991 ఐఏఎస్ బ్యాచ్ అధికారి సాయి ప్రసాద్ ఉమ్మడి ఏపీలోనే కాకుండా విభజన రాష్ట్రంలోనూ కీలక పదవులు నిర్వహించారు. జి.సాయి ప్రసాద్ స్వస్థలం.. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలంలోని మట్టిగుంట గ్రామం. రాష్ట్రంలో వివిధ జిల్లాల కలెక్టర్‌గా పనిచేసిన ఆయన.. 2024 జూన్ నుంచి జలవనరల శాఖ కార్యదర్శిగా, 2025 జనవరి నుంచి సీఎం ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అదనపు బాధ్యతలను కూడా ప్రభుత్వం ఆయనకే అప్పగించింది. 2019 నుంచి 2014 మధ్య కాలంలో ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్ సీఎండీ, ఇంధన శాఖ ఎక్స్ అఫీషియో ముఖ్య కార్యదర్శి, సీసీఎల్ఏగా వ్యవహరించారు. ప్రస్తుత సీఎస్ కె.విజయా నంద్ ఉద్యోగ విరమణ అనంతరం నూతన సీఎస్‌గా సాయిప్రసాద్ నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గతేడాది నవంబర్ 29న ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే.

# వీరంపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో ఘనంగా సరస్వతి పూజ






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా మనుబోలు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీరంపల్లిలో పాఠశాల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీకాంతా రావు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బోయ దాస్ సోమ పద్మ రత్నం శ్రీనివాసులు శ్రీధర్ ప్రభావతి శైలజ మృదుల సరస్వతి ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఉదయం సరస్వతి పూజను ఆ మాటకు పుష్పాలంకరణ చేసి పదవ తరగతి విద్యార్థులు ఎంతో ఘనంగా సరస్వతీ దేవికి పూజలను నిర్వహించారు. ఈ వార్షికోత్సవములో విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు దాదాపు 26 ఐటమ్స్‌లతో డాన్సులు నాటికలు ప్రదర్శించారు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు గ్రామ పెద్ద సుందరయ్య పాఠశాల విద్యా కమిటీ చైర్ పర్సన్ అపర్ణ గ్రామస్తులు అందరూ పాల్గొని ఎంతో ఆనందంతో ఈ వార్షికోత్సవ సభను జయప్రదం చేశారు. ప్రదర్శించబడిన అన్ని డాన్సులను పాటలను స్క్రిప్టును వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీధర్ మరియు హిందీ అసిస్టెంట్ మృదుల వారి ఆధ్వర్యంలోనే ఈ కార్యక్రమమంతా జరిగినందుకు అందరూ ప్రత్యేకంగా వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సభలో లక్ష్మీకాంతారావు సుందరయ్య మరియు మోడల్ ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ కరుణాకర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థుల చదువుల కోసం ఉపాధ్యాయులైన మేము నిరంతరం ఆలోచిస్తూ వారికి అన్ని విధాలుగా చదువు చెప్పడంలో ప్రోత్సాహాన్ని కలిగిస్తూ ప్రత్యేకమైనటువంటి శిక్షణను ఇస్తూ ఎంతో బాధ్యతగా వారు పదో తరగతి పిల్లలందరూ కూడా మంచి మార్కులు తెచ్చుకుని ఈ వీరంపల్లి గ్రామానికి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ఈ గ్రామంలోని ప్రతి విద్యార్థి బాగా అభివృద్ధి చెందాలి అని తపనతో పనిచేస్తున్నామని తెలియజేశారు




అలాగే పాఠశాల ఓల్డ్ స్టూడెంట్ ప్రసాద్ ఈ బడిలోని చదువుకొని నేను అభివృద్ధిలోకి వచ్చాను. అలాగే ఈ గ్రామంలోని పిల్లలు అందరు కూడా గొప్ప స్థాయికి రావాలని ఆకాంక్షతో అప్పుడప్పుడు ప్రసాద్ పాఠశాలలను సందర్శిస్తూ పిల్లలకు స్ఫూర్తినిస్తూ పాఠశాలకు ఆర్థికంగా ఎంతో కొంత చిరు సహాయం చేస్తూ ఉపాధ్యాయుల పట్ల గౌరవంతో మీరు మా పిల్లలపై శ్రద్ధ పెట్టండి అని అడుగుతూ వారు పాఠశాల అభివృద్ధి కోసం పాటుపడడం అనేది చాలా సంతోషకరమైన విషయం.

# ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా పనసకాయపై సివి రామన్ చిత్రం



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా మనుబోలు మండలం వీరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రముఖ చిత్రకారుడు తెలుగు పండిట్ సోమా పద్మారత్నం ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పప్పర పనసకాయపై సివి రామన్ చిత్రాలు అద్భుతంగా వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంతి ఒక పారదర్శక పదార్థం ఉండే వెళ్ళినప్పుడు విక్షేపం చెందిన కొంత కాంతి తరంగ ధైర్యంలో మార్పు చెందుతుందని కనుగొన్నందుకు ఆయనకు 1930లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది ఈ విషయాన్ని ఇప్పుడు రామన్ స్కాటరింగ్ అని పిలుస్తారు మరి ఇది రామన్ ప్రభావం యొక్క ఫలితం 1954లో భారత ప్రభుత్వం అతనిని భారతరత్న పురస్కారంతో సత్కరించింది అతని పరిశోధన ఫలితాన్ని జయంకరించిన రోజును ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించింది అని తెలిపారు. సోమా



**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డితో నెల్లూరు వైసీపీ జిల్లా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయిన సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, మాజీ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి తదితరులు**

# థ్యాంక్యూ సీఎం సర్... థ్యాంక్యూ విపిఆర్ సర్

### - చిన్న పిల్లాడి ప్రాణాలు నిలిపిన సీఎంఆర్ఎఫ్ - లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ విజయవంతమయి ఆరోగ్యంగా ఉన్న వర్షిత్ - నేడు ఎంపీ విపిఆర్‌ను కలిసిన వర్షిత్ కుటుంబ సభ్యులు - ప్రాణదాత సీఎం చంద్రబాబుకి, విపిఆర్ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** పేద ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్న సీఎంఆర్ఎఫ్ నిధులు లక్షలాది మంది ప్రాణాలను కాపాడుతున్నాయి. లివర్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఇందుకూరుపేటకు చెందిన ఈదురు వర్షిత్ అనే బాలుడికి కూటమి ప్రభుత్వం గతేడాది జనవరిలో 10 లక్షల సీఎంఆర్ఎఫ్ నిధులు అందజేయగా... లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ పూర్తయి నేడు సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వచ్చి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని శుక్రవారం కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వివరాల మేరకు ఇందుకూరుపేట మండలం నరసా పురానికి చెందిన ఈదురు మధు, మీనాక్షి దంపతుల చిన్న కుమా రుడు వర్షిత్(9) లివర్ సమస్యలతో బాధ పడుతున్నారు. ఈ విషయాన్ని జనసేన నాయకులు గుడి హరిరెడ్డి, స్థానిక నాయ కులు వేమిరెడ్డి దంపతులకు, డాక్టర్ అర్జున్‌రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లగా.. వెంటనే స్పందించిన వారు.. సీఎంఆర్ఎఫ్‌లో నమోదు చేయించి 10 లక్షల సీఎంఆర్ఎఫ్ నిధులతో పాటు..అర్జున్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి ఆపరేషన్‌కు అవసరమయ్యే ఇతర నిధులను, వసతులను సమకూర్చారు.

ఈ చెక్కును గతేడాది జనవరి 28న ఎంపీ చేతుల మీదుగా అందజేయగా అనంతరం ఆపరేషన్ పూర్త యి వర్షిత్ ఆరోగ్యంగా తయారయ్యారు. ఈ నేపథ్యంలో తమకు ప్రాణదానం చేసిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేస్తూ.. ఇందుకు సంపూర్ణ సహకారం అందించిన వేమి రెడ్డి ప్రభాకర్‌రెడ్డిని వర్షిత్ కుటుంబ సభ్యులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జీవితాంతం రుణపడి ఉంటామని వారు సంతోషం వ్యక్తం చేశారు.

# అందరం ఒక్క తాటిగా ముందుకు సాగుదాం

### - నా మాట నమ్మి ఈ రోజు తెలుగుదేశం పార్టీలో చేరిన నాయకుల, కార్యకర్తలను గౌరవంగా చూసుకునే బాధ్యత నాది : టిడిపిలో చేరిన డాక్టర్ ప్రత్యూష రెడ్డి




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మరియు మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన డాక్టర్ ప్రత్యూష రెడ్డి. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి యువత ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారు.

రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.

నా మాట నమ్మి ఈ రోజు తెలుగుదేశం పార్టీలో చేరిన నాయకులను గౌరవంగా చూసుకునే బాధ్యత నాది. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ వారు చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరాను. డాక్టర్ ప్రత్యూష నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా పనిచేస్తా. డాక్టర్ ప్రత్యూష.

# అసెంబ్లీలో ఏయూ సమస్యలపై గళమెత్తిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌ప్రసాద్

## రెడ్డి పరిపాలన కాలంలో జరిగిన అన్యాయాలపై విచారణ చేయాలి

### - ఉద్యోగస్తులపై కక్ష పూర్తి చర్యలు పాల్పడి ఇబ్బందులు గురి చేశారు



**విశాఖపట్నం,(రాజధాని వార్తలు):** అసెంబ్లీ సమావేశాల్లో గురువారం దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఏయూ సమస్యలపై తన గళం వినిపించారు. గత ప్రభుత్వంలో ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని ఒక వైసిపి కార్యాలయం గా తయారు చేసుకుని బీసీ ప్రసాద్ రెడ్డి అనేది వ్యక్తి చాలా దారుణంగా పరిపాలించడం జరిగిందని అసెంబ్లీ దృష్టికి తీసుకుని వెళ్లారు. విసి నిర్ణయాలతో నష్టపోయిన ఉద్యోగులు చాలామంది ఉన్నారు. ప్రసాద్ రెడ్డి కక్ష సాధింపులుగా ఉద్యోగస్తులకు చాలా ఇబ్బందులు గురి చేశారు. ఇదే విషయాన్ని గతంలో విద్యాశాఖ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకుని వెళ్ళామని వివరించారు. ప్రసాద్ రెడ్డి ఆగడాలపై కఠినంగా చర్యలు తీసుకొని మళ్లీ ఎవరు అలా చేయకూడదని లోకేష్‌ని కోరడం జరిగిందని తెలిపారు. ఏయూలో ప్రధానంగా ఉద్యోగస్తులు వారి సమస్య కోసం ధర్నా చేస్తుంటే గత ప్రభుత్వం వెళ్లి మరి హామీ ఇచ్చి పట్టించుకో లేదన్నారు. ఏయూలో ముఖ్యంగా డైలీ వేజ్ వర్కర్లు 28 రోజులుగా, 28 రోజుల వారిని టైం స్కేల్ కాంట్రాక్ట్ ఉద్యోగులుగా, టైం స్కేల్ కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వారి డిమాండ్. విద్యాశాఖ మంత్రిగా లోకేష్ ఉన్నారు మంచి మనసుతో ఈ సమస్యను పరిష్కరిస్తే వారు జీవిత కాలం గుర్తు పెట్టుకుంటా రన్నారు. కూటమి ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరిస్తుందని నమ్మకంతో వారంతా ఎదురు చూస్తున్నారని తెలిపారు. వారి మేజర్ సమస్య ఇది తీరితే చాలా సంతోషంగా ఉంటుంది. గత వైసిపి ప్రభుత్వం చేయలేని పని మన ప్రభుత్వం చేసి చూపిం చాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్పీకర్ ద్వారా కోరారు.

# యన్ వి కండ్రిక జడ్‌పి ఉన్నత పాఠశాలపై జిల్లా స్థాయి తనిఖీ



**చేజర్ల, (రాజధాని వార్తలు):** యన్‌వి కండ్రిక జడ్‌పి ఉన్నత పాఠశాలను శుక్రవారం జిల్లా స్థాయి తనిఖీ అధికారి, డైట్ లెక్చరర్ అరిగెల విజయ్‌కుమార్ తనిఖీ చేశారు. ఒకటి నుండి ఐదు తరగతుల విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించి, అసెస్‌మెంట్ బుక్స్, వర్క్ బుక్స్, నోట్‌బుక్స్ కరెక్షన్లు, ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు. పాఠశాల పరిసరాలు, టాయిలెట్స్ పరిశుభ్రత, మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై పాఠశాల అభివృద్ధిపై పలు సూచనలు చేశారు. మండల విద్యాశాఖాధికారి డి.సి. మస్తానయ్య మాట్లాడుతూ, పాఠశాల నూత నంగా అప్గ్రేడ్ అయిన నేపథ్యంలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి పదో తరగతి ప్రారంభం కానుందని, ఈ ఏడాది నుంచే తొమ్మిదో తరగతి విద్యార్థులకు పదో తరగతి సిలబస్ బోధన ప్రారంభించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, బి.రమణా రెడ్డి, సి.ఆర్.యం.టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో ఈతకు వెళ్లి విద్యార్థి మృతి



**రేణిగుంట, (రాజధాని వార్తలు):** శుక్రవారం ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో దిలీప్ (వయస్సు 19 సంవత్సరాలు), వినయ్, వేణు, ఆకాశ్, హరి అను ఐదుగురు యువకులు మంగళం, తిరుపతి నివాసులు, శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుచున్నారని, హరి పుట్టిన రోజు సందర్భంగా మద్యం సేవించిన స్థితిలో మామండూరు జలపాతానికి ఈత కోసం వెళ్లిన క్రమంలో మధ్యాహ్నం సుమారు 3:30 గంటల నుండి 4:00 గంటల మధ్య దిలీప్ అనే యువకుడు అనుకోకుండా నీటిలో మునిగి మృతి చెందాడని, మృతుడు ఈత రాని వ్యక్తి అని సమాచారం, అతని స్నేహితులు మరియు అక్కడ ఉన్న స్థానిక ప్రజల సహకారంతో మృతదేహాన్ని వెలికి తీశారని, ఈ ఘటనపై రేణిగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడమైనదని పోలీసులు పత్రికా ప్రకటనలో తెలిపారు. సంఘటనపై దర్యాప్తు కొనసాగుతున్నదని, ప్రజలు ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు, ముఖ్యంగా మద్యం సేవించిన స్థితిలో జలపాతాలు, చెరువులు వంటి ప్రాంతాలకు వెళ్లకూడదని రేణిగుంట పోలీస్ స్టేషన్ వారు సూచిస్తున్నారు.

# బాలికలపై అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తి అరెస్ట్

**కావలి, (రాజధాని వార్తలు):** కావలి జనతా పేటలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న మైనర్ బాలికలతో అసభ్యంగా ప్రవర్తించిన చుండూరి జ్ఞానానంద ప్రసాద్‌ను అరెస్ట్ చేసినట్లు కావలి డీఎస్పీ పి.శ్రీధర్ రెడ్డి తెలిపారు. పాఠశాలలో ఐదవ తరగతి చదువు తున్న ఇద్దరు బాలికలకు చెక్కబండిపై మిక్సర్, నూడుల్స్ అమ్ముతూ ఉచితంగా ఇస్తానని, డబ్బులు ఇస్తానని ఆశ చూపించి మాయ మాటలు చెప్పి తన ఇంటికి తీసుకెళ్లి అసభ్యంగా ప్రవర్తించినట్లు బాలికల తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే పోలీసులు వేగంగా స్పందించి నిందితుడిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. నిందితుడుపై పోక్సో చట్టం మరియు బి. ఎన్.ఎస్.




క్రింద కేసు నమోదు చేసి రిమాండుకి తరలించారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు కొనసాగుతున్నట్లు డీఎస్పీ తెలిపారు.

# జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**కావలి, (రాజధాని వార్తలు):** కావలి పట్టణంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ నెల్లూరు పార్లమెంట్ సమన్వయకర్త, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం కావలి పట్టణంలోని గొట్టిపాటి కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమం జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు అధిక సంఖ్యలో హాజరై సభ్యత్వ నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టినట్లు బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. పార్టీ భవిష్య త్తుకు ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం కీలకమని, ప్రతి కార్యకర్త ఉద్యమిగా మారి పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జనసైనికులు, వీర మహిళలకు అండగా నిలవడం, వారి కుటుంబాలకు భద్రత కల్పించడం, కొత్త తరం నాయకత్వాన్ని తీర్చిదిద్దడం లక్ష్యంగా ఈ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. సభ్యత్వం ద్వారా రూ.5 లక్షల ప్రమాద బీమా మాత్రమే కాకుండా, నాయకత్వ అవకాశాలు కూడా లభిస్తాయని పేర్కొన్నారు. సామాన్య ఆర్టీసీ డ్రైవర్ కుమారుడైన తాను ఈరోజు ఎమ్మెల్యేగా ఎదగడం పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రోత్సాహమేనని గుర్తు చేసుకున్నారు. నియోజకవర్గంలో అందరూ కలిసికట్టుగా పనిచేసి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కావలిని జిల్లాలోనే నంబర్ వన్ స్థానంలో నిలపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, వీర మహిళలు మరియు పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నాము





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రూరల్ నియోజకవర్గం ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటున్నామని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ ప్రజలకు ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రజా దర్బార్‌లో ప్రజలు తెలిపిన సమస్యలకు పరిష్కారం దిశగా చేపట్టవలసిన చర్యలు అధికారులతో కలసి ఎప్పటికపుడు సమన్వయం చేస్తున్నామని చెప్పారు. పరిష్కారం అయ్యే ప్రతీ సమస్యను పరిష్కరిస్తామన్నారు. ప్రజా దర్బార్లో ప్రజల నుండి వచ్చిన వినతులలో ఇప్పటికే 27 కోట్లతో 240 అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసామన్నారు. శరవేగంగా పనులు సాగుతున్నాయని, అతి త్వరలోనే వాటిని ప్రారంభిస్తామని తెలిపారు.

# జివిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 15 వినతులు

## - జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమంలో 15 వినతులు స్వీకరించడమైనదని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం తన ఛాంబర్‌లో సిపిలు, డీసీపీలు, ఏసీపీలతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ జీవీఎంసీలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న K–FS కార్య క్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 15 విన తులు స్వీకరించడం జరిగినదని, అందులో ముఖ్యంగా మధుర వాడ జోన్‌కు 01, ఈస్ట్ జోన్‌కు 05, సౌత్ జోన్‌కు 02, నార్త్ జోన్‌కు 04, పెందుర్తి



జోన్‌కు 03 వినతులు వచ్చాయని తెలి పారు. స్వీకరించిన వినతులను /ఫిర్యాదులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించడమైనదన్నారు. పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబం ధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకో వచ్చునని తెలిపారు.

# సిసి రోడ్లు పరిశీలించిన కోటంరెడ్డి

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 24వ డివిజన్, సుందరయ్య కాలనీ, జాషువా నగర్ లలో 20 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను శుక్రవారం ఉదయం టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 24వ డివిజన్ అభివృద్ధికి 6 కోట్ల 80 లక్షల రూపాయల నిధులు కేటాయించామన్నారు. స్థానిక ప్రజల సూచనలు, అభ్యర్థన మేరకే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. చెప్పిన మాట ప్రకారం 60 రోజుల్లో 240 పనులు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఇంత మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి ప్రజల ఆశీస్సులు ఉండాలని కోరారు. కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎస్.సి. అధ్యక్షులు అరవ శ్రీనివాసులు, క్లస్టర్ ఇంఛార్జ్ కనపర్తి గంగాధర్, కో క్లస్టర్



ఇంఛార్జ్ కుల్లూరు రాఘవేంద్రరావు, 24వ డివిజన్ తెలుగుదేశం ఆపార్టీ అధ్యక్షులు గుండాల రవి, టీడీపీ నాయకులు పులి హరికృష్ణ, భీమతాటి సుధాకర్, యాదగిరి, తాటి సుధాకర్, నరసయ్య, ఆవుల రమేష్, మాల్యాద్రి, సుధా, నారాయణ, గోపి, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమి సభ్యత్వాలు ఉద్యమంగా ఉద్యమి సభ్యత్వాలు

## - త్వరలో కేంద్రం పార్టీగా జనసేన

**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** జనసేన పార్టీ త్వరలో కేంద్ర పార్టీ అవ్వబోతుందని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డిసిసిబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) వెల్లడించారు. శుక్రవారం పెద్దాపురం నియోజకవర్గం జనసేన సాధక్ సభ్యులతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ సారధ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జనసేన ఉద్యమి సభ్యత నమోదు ఈ నెల 26వ తేదీ నుండి ప్రారంభమైందని, జనసేన ఉద్యమి క్రియాశీలక సభ్యత్వాలు ప్రతి గ్రామంలో ఒక ఉద్యమంగా చేపట్టి ప్రతి గ్రామంలో జనసేన పార్టీ బలం పెరిగేలా సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. నియోజకవర్గం మొత్తం 25 వేల సభ్యత్వాలు దాటి ఉండేలా ప్రతి సభ్యుడు పని చేయాలని తెలియజేశారు. ఈ క్రియాశీలక సభ్యత్వం వల్ల ఒక కుటుంబానికి ఎంత మేలు జరుగుతుందో వివరించి తద్వారా ఉద్యమి సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలన్నారు. గ్రామ స్థాయి, వార్డు స్థాయి ఎన్నికల్లో మనకు విజయం చేకూరాలంటే ఈ సభ్యత్వ నమోదు బలం చూపించుకోవాలన్నారు. దానికి ఇది ఒక మార్గదర్శకం అని తెలిపారు. మనం ఏ పని చేసినా పవన్ కళ్యాణ్‌ను దృష్టిలో పెట్టుకుని పని చేయాలని, తద్వారా ప్రజల్లోకి మన పార్టీ సిద్ధాంతాలను, ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. గ్రామంలో విభే దాలు లేకుండా కలిసికట్టుగా పనిచేసి పార్టీని క్షేత్రస్థాయిలో ముందుకు తీసుకువెళ్లే విధంగా ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతి ఒక్కరు సిద్ధమవ్వాలని, కూటమి ప్రభుత్వంలో జనసేన పార్టీ సత్తా చాటాలని తెలిపారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ ఎస్సీ, బీసీ నాయకులు వారి సలహాలు, సూచనలు తెలియజేశారు.

అనంతరం మొబైల్ ఫోన్లో జనసేన ఉద్యమి సభ్యత్వ యాప్ డౌన్లోడ్ చేసి, సభ్యత్వాలు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం పట్టణ అధ్యక్షులు పొలమరశెట్టి సత్తిబాబు, గౌరవ అధ్యక్షులు కటారి శ్రీను, మండల అధ్యక్షుడు దాసు శివబాబు, ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ మాదిరెడ్డి చంద్రశేఖర్, సామర్లకోట మండల అధ్యక్షులు పబ్బినిడి ఈశ్వరరావు, యువత అధ్యక్షులు మలిరెడ్డి బుచ్చిరాజు, లక్ష్మణ్ దివాకర, పాఠంశెట్టి వీర రాఘవ, పన్నీరు వెంకటేశ్వరరావు, బీసీ నాయకులను పెంకె వెంకటలక్ష్మి, చంద్రముఖి, తుమ్మల ప్రసాద్, గ్రామ జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపిలో చేరిన డాక్టర్ ప్రత్యూష రెడ్డి



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ సమక్షంలో డాక్టర్ ప్రత్యూష రెడ్డి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూకూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి యువత ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ముందుకు వస్తోందన్నారు. తన మాట నమ్మి ఈ రోజు తెలుగుదేశం పార్టీలో చేరిన నాయకులను గౌరవంగా చూసుకునే బాధ్యత తనదన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితురాలునై టిడిపిలో చేరానని డాక్టర్ ప్రత్యూష తెలిపారు. నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా పని చేస్తానని డాక్టర్ ప్రత్యూష అన్నారు.

# సంపాదకీయం

## భారత్ పరిణత ప్రజాస్వామ్యమేనా?

న్యూఢిల్లీలో ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో, పెచ్చరిల్లుతున్న నిరుద్యోగం, అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందాన్ని నిరసిస్తూ యువజన కాంగ్రెస్ కార్యకర్తల అర్ధనగ్న ప్రదర్శనకు తీవ్ర ప్రతిస్పందనలు వెల్లువెత్తాయి. ఆగ్రహం, పరిహాసం, నీతి పాఠాలు... ఆ ఘటన చోటు చేసుకున్న కొద్ది నిమిషాలలోనే సామాజిక మధ్యమాలలో ఈ అసంకల్పిత ప్రతిస్పందనలు వ్యక్తమయ్యాయి. ప్రైమ్ టైమ్ టీవీ షోలలో ఆ నిరసన ప్రదర్శన ఉదంతానికి సంబంధించిన వీడియోను మళ్లీ మళ్లీ చూపారు. యాంకర్ల వ్యాఖ్యలు: కాంగ్రెస్ కార్యకర్తల అర్ధనగ్న ప్రదర్శన 'దారితప్పిన నిరసన', 'నివ్వెరపరిచింది', 'కలవరపరుస్తోంది' ఇంకా, 'దేశ ప్రతిష్ఠను మంటగలిపింది' అని కూడా గట్టిగా అన్నారు. నిజానిజాలను తరచి చూద్దాం. యువజన కాంగ్రెస్ కార్యకర్తల నిరసనపై విమర్శనాత్మక ప్రతిస్పందనలు పూర్తిగా న్యాయబద్ధమైనవే. ఒక అంతర్జాతీయ సదస్సు సందర్భంగా అటువంటి నిరసన ప్రదర్శన ఒక పేలవమైన రాజకీయ వ్యక్తీకరణ అని నేను భావిస్తున్నాను. ఇంకా సంతకాలు చేయని భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంతో ఆ అంతర్జాతీయ ఏఐ సదస్సుకు ఎలాంటి సంబంధం లేదు. అయినా కాంగ్రెస్ కారకర్తలు తమ నిరసనకు అంతర్జాతీయ సదస్సు జరుగుతున్న ప్రదేశాన్ని ఎంపిక చేసుకున్నారు. మీరు ఆ నిర్ణయంతో ఏకీభవించవచ్చు లేదా ఏకీభవించకపోవచ్చు. ప్రజాస్వామిక చర్చ కచ్చితంగా అటువంటి అభిప్రాయభేదాలపైనే ఆరంభముతుంది. ప్రతి నిరసన వివేకవంతమయింది కాదు. ప్రతి నినాదం ప్రతి ఒక్కరినీ ఒప్పించలేదు. యువజన కాంగ్రెస్ కార్యకర్తల అర్ధనగ్న ప్రదర్శన వలే ప్రతి నిరసన కూడా మీడియా దృష్టిని తమపై కేంద్రీకరింప చేసుకునే లక్ష్యంతోనే నిర్వహించడం కద్దు. మీరు ఒక నిరసన ప్రదర్శనను ఏవగించుకోవచ్చు. అయితే శాంతియుతంగా నిరసన తెలిపే హక్కుకు చట్టబద్ధత లేకుండా చేయడం అంగీకరించాల్సిన విషయం కాదు. శాంతియుతంగా నిరసన తెలిపిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ కాంగ్రెస్ విభాగం అధ్యక్షుడిని బెయిల్ మంజూరుకు ఆమోద యోగ్యంకాని న్యాయ నిబంధనల కింద అరెస్ట్ చేశారు. 'జాతికి వ్యతిరేకంగా 'కుట్ర' చేశారని కూడా యువజన కాంగ్రెస్ కార్యకర్తలపై అభియోగాలు మోపారు. ఇది నిరసన ప్రదర్శనలపై తీవ్ర ప్రభావాన్ని చూపనున్నది. ఆసక్తికరమైన విషయమేమిటంటే ఢిల్లీ పోలీసులు గుజరాత్ పోలీసులు పరిపూర్ణత నిచ్చిన నిబంధనలనే అనుసరించి యూత్ కాంగ్రెస్ కార్యకర్తలను అరెస్ట్ చేశారు. ఎటువంటి బహిరంగ సమావేశాలనైనా అడ్డుకునేందుకై గుజరాత్ పోలీసులు తరచూ నిరంతరాయంగా సెక్షన్ 144ను అమలుపరిచేవారు. పోలీసులు ఆ సెక్షన్‌ను అలా అమలుపరచడం న్యాయ సమ్మతం కాదని, పౌరుల హక్కులపై రాజ్యాంగ విరుద్ధంగా ఆంక్షలు విధించడమేనని గుజరాత్ హైకోర్టు గత ఏడాది ఒక తీర్పులో స్పష్టం చేసింది. ఒక విధంగా మోదీ-షాల ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న గుజరాత్ రాజ్యాధికార నమూనా జాతీయ స్థాయికి చేరుకున్నది. ఇప్పుడు దీనిని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరుస్తున్నాయి. తమ రాజకీయ ప్రత్యర్థులకు ఇబ్బందులు సృష్టించేందుకు స్థానిక పోలీసులను నిస్సిగ్గుగా ఉపయోగించుకోవడం సాధారణమైపోయింది. భిన్నాభిప్రాయాల వ్యక్తీకరణను సహించలేకనే ఇటువంటి అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతున్నారు. ఇది ప్రమాదకరమైన ధోరణి. ప్రజా జీవితంలో ప్రజాస్వామిక అవకాశాలు సన్నగిల్లిపోతున్నాయి. పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడు వివాదాస్పద అంశాలపై మాట్లాడకుండా పాలక పక్ష సభ్యులు అడ్డకుంటున్నారు. ప్రజాస్వామిక చర్చకు ఇదెలా దోహదం చేస్తుంది? పార్లమెంటులో చట్టాలపై ఎలాంటి చర్చ లేకుండానే వాటిని ఆమోదింప జేసుకోవడంలో పాలకపక్షం ఆరితేరిపోయింది. అధికారంలో ఉన్నవారికి ఇబ్బంది కలిగించే ప్రశ్నలు సంధించేందుకు ప్రధాన స్రవంతి మీడియా సంకోచిస్తోంది. విశ్వవిద్యాలయాలలో ప్రత్యామ్నాయ అభిప్రాయాలను వ్యక్తం చేసేవారిని 'జాతి-వ్యతిరేకులు'గా ముద్ర వేస్తున్నారు. పౌర సమాజం కూడా అధికారంలో ఉన్నవారిని సవాల్ చేసేందుకు సాహసించలేకపోతోంది. తాము నిర్వహిస్తోన్న ఓ కార్యక్రమంలో ప్రసంగించేందుకు నటుడు నసీరుద్దీన్ షాను ముంబై విశ్వవిద్యాలయం ఆహ్వానించింది. తీరా ప్రసంగించాల్సిన రోజు సమీపిస్తుండగా ఎటువంటి వివరణ ఇవ్వకుండానే ఆ ఆహ్వానాన్ని రద్దు చేసింది. మోదీ సర్కార్‌ను విమర్శిస్తుండడమే నసీరుద్దీన్ షా చేసిన అపరాధం! యూట్యూబర్లు, స్టాండప్ కమెడియన్లు తదితరులు కూడా అధికారంలో ఉన్న వారికి భయపడుతున్నారు. సర్వత్రా భయం రాజ్యమేలుతోంది. ఇబ్బందికరమైన వాస్తవాలనే కాకుండా తప్పుడు విషయాలనూ అతిగా మాట్లాడేందుకు అనుమతించి రక్షణ కల్పించే వ్యవస్థే ప్రజాస్వామ్యం. మనం ఆమోదించే నిరసన ప్రదర్శనల పట్ల ఎలా వ్యవహరిస్తున్నామన్నది కాకుండా మనకు ఆగ్రహం కలిగించే అసంబద్ధ నిరసనలకు ఎలా ప్రతిస్పందిస్తున్నామన్నదే ప్రజాస్వామిక పరిణతికి గీటురాయి. అయితే పాలకుల ప్రవృత్తి ఇందుకు విరుద్ధంగా ఉంటున్నది. బెయిల్‌కు అవకాశంలేని ఆరోపణలనేవి తీవ్ర నేరాలకు పాల్పడిన వారిపై మోపడానికి మాత్రమే ఉద్దేశించినవి. అంతేగానీ శాంతియుతంగా భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేస్తున్న వారిని కట్టడి చేసేందుకు వారిపై అటువంటి ఆరోపణలు మోపకూడదు. అటువంటి చర్య అరెస్టయినవారినే కాకుండా ఇంకా చాలా మందిని ప్రభావితం చేస్తుంది. అందులోని సంకేతం సూక్ష్మమైనదేకానీ శక్తిమంతమైనది: నిరసన తెలిపితే భారీ మూల్యం చెల్లించడం అనివార్యమవుతుంది. భిన్నాభిప్రాయాల వ్యక్తీకరణను అరాచకంగా భావించకూడదు. అలా భావించడం ప్రజాస్వామ్యానికి మేలు చేయదు. ప్రజాస్వామ్య వ్యవస్థలు ప్రజా సార్వభౌమాధికారం, జవాబుదారీతనం ప్రాతిపదికన నిర్మితమవుతాయి.

# త్రాగునీటి వినియోగంలో జాగ్రత్తలు పాటించండి : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** జీవీఎంసీ పరిధిలోని 98 వార్డులకు గోదావరి, రైవాడ, గోస్తని, తాటిపూడి, మేఘాద్రి గెడ్డ తదితర వనరుల నుండి నీటిని శుద్ధి చేసి విశాఖ నగర ప్రజలకు మున్సిపల్ కొళాయిల ద్వారా నిత్యం సరఫరా చేయడం జరుగుతోందని త్రాగు నీటి వినియోగంలో విశాఖ నగర ప్రజలు జాగ్రత్తలు పాటించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ వివరిస్తూ జివిఎంసి నిత్యం మున్సిపల్ కొళాయిల ద్వారా సరఫరా అయ్యే నీరు కలుషితం (కాలుష్యం చెందిన) అయితే ప్రజల ఆరోగ్యానికి తీవ్రమైన హానికరం. విరేచనాలు, వాంతులు, జ్వరం వచ్చే అవకాశము ఉన్నదని, కాబట్టి నగర ప్రజలు క్రింది జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించవలసిందిగా విజ్ఞప్తి చేసారు. కాలువల గుండా వెళ్లే పైపులైన్లను గుర్తించి, అవసరమైతే వెంటనే మార్చడం ద్వారా నీరు కలుషితం కాకుండా జీవీఎంసీ చర్యలు తీసుకుంటున్నామని, దీని నిమిత్తం జివిఎంసిలో కాలువలు దాటి వెళ్తున్న 448 నీటి పైప్ లైన్లు మార్చుటకు రూ.4.00 కోట్లతో పనులు చేపడుతున్నామన్నారు. ప్రతి రోజు సుమారు 2500 నుండి 3000 వరకు ఎఫఆర్‌సి వాటర్ టెస్టులు నిర్వహించి త్రాగునీటి నాణ్యతను, జీవీఎంసీ మొబైల్ వాన్ ద్వారా త్రాగునీటిని ఆయా ప్రాంతాలలోనే ఎప్పటికప్పుడు పరీక్షిస్తున్నా మన్నారు. ప్రతి 3 నెలలకు నీటి శుద్ధి కేంద్రాలు మరియు రిజర్వాయర్లను, ప్రతి 15 రోజులకు ఒకసారి స్కవర్ వాల్వ్‌లు ఓపెన్ చేసి పైపులైన్లను శుభ్రపరుస్తున్నామన్నారు. ప్రజల నుండి ఎప్పటికప్పుడు పిర్యాదులు స్వీకరించుటకు 24×7 ఫిర్యాదుల విభాగమును జివిఎంసి నందు ఏర్పాటు చేయడమైనదని, నీటి సరపరాలో సమస్యలు ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250 0009కు లేదా 0891-2746672 ఫోన్ నెంబర్‌కు పిర్యాదులు చేయవచ్చునని కమిషనర్ తెలిపారు. ప్రజలు నీటి వినియోగంలో, శుభ్రతలో తప్పనిసరిగా ఈ క్రింది జాగ్రత్తలను పాటించాలని కమిషనర్ సూచించారు. ఇంటిలో వాటర్ ఫిల్టర్ / ఆర్‌ఓ ఫిల్టర్ ఉంటే క్రమం తప్పకుండా శుభ్రపరచాలి. నీటి నిల్వ పాత్రలను దుమ్ము, దోమలు, పురుగులు పడకుండా మూత పెట్టి ఉంచాలి. శుభ్రపరచిన గ్లాసులు, బాటిళు మరియు పాత్రలతోనే నీరు త్రాగాలి మరియు నిల్వ చేయాలి. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ప్రతి ఇంటి లేదా అపార్ట్మెంట్‌లోని ఓవర్ హెడ్ ట్యాంక్ మరియు సంప్‌ను 2-3 నెలలకు ఒకసారి శుభ్రపరచాలి. తమ ప్రాంతాలలో త్రాగు నీటి పైపులైన్లలో లీకేజీలు గమనించినచో, నీటి వృథా మరియు కలుషితాన్ని నివారించేందుకు వెంటనే సంబంధిత నీటి సరఫరా అధికారులకు తెలియజేయాలి.. కొళాయి ద్వారా సరఫరా అయ్యే నీటిలో రంగు, రుచి లేదా వాసనలో మార్పులు గమనించినచో వెంటనే స్థానిక నీటి సరఫరా అధికారులకు సమాచారం ఇవ్వాలి. వ్యక్తిగత కొళాయిల పైపులైన్లు కాలువల గుండా పోకుండా, త్రాగునీరు కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు, చర్యలు తీసుకోవాలి. డ్రెయినేజీ నీరు త్రాగునీటిలో కలవకుండా జాగ్రత్తపడాలి. చెత్తను నీటి వనరుల దగ్గర వేయకూడదు. విరేచనాలు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు ఉన్నచో వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

# దక్షిణ నియోజకవర్గం నిషేధిత జాబితాలోని భూములను తొలగించాలి

**- గతంలో ముఖ్యమంత్రి దృష్టికి ఈ సమస్యను తీసుకుని వెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారు - వెంటనే ఆ ఫైల్‌ను తెప్పించుకొని నిషేధిత జాబితాలో ఇళ్లను డిలీట్ చేయాలి : ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** దక్షిణ నియోజక వర్గంలో 200 సంవత్సరాలుగా నిషేధిత జాబితాలో ఉంటూ తీవ్ర ఇబ్బందులు గురవుతున్న నివాసుల ఇళ్ల సమస్యలను పరిష్క రించాలని స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అసెంబ్లీలో తన వాణి బలంగా వినిపించారు. విశాఖపట్నం దక్షిణ నియోజకవ ర్గంలో ఎండోమెంట్ సమస్య మేజర్‌గా ఉందని ప్రస్తావించారు. గతంలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి దృష్టికి ఈ సమస్యను తీసుకొని వెళ్లడం జరిగిందని స్పీకర్కు తెలిపారు. విశాఖలో హాట్ సెంటర్‌గా ఉన్న జగదాంబ సెంటర్ ఎల్లమ్మ తోట రంగి రీజు వీధి వెంకటేశ్వర మెట్ట మహారాణిపేట ఇవన్నీ 22ఏ(సి) లో నమోదు చేయడం జరిగిందనీ అంటే నిషేధిత భూముల జాబితాలో చేర్చారని ఎమ్మెల్యే వంశీకృష్ణ అసెంబ్లీ దృష్టికి తీసుకుని వెళ్లారు. 1908 యాక్ట్ ప్రకారం ఈ భూములు రిజిస్ట్రేషన్ గాని ఎటువంటి కార్యకలాపాలు గాని చేయడానికి వీలు లేకుండా పోయింది. 200 సంవత్సరాల నుంచి నివాసముంటున్న ఇళ్లను ఇప్పుడు నిషేధిత జాబితాలో పెట్టేసారని వివరించారు. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి ఎండోమెంట్ మంత్రికి చెప్పగా వారు సానుకూలంగా స్పందించారు. అధికారులు ఏడాదిన్నరగా ఆ ఫైలును ఇక్కడ వరకు పంపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిషేధిత జాబితాలో ఉన్న ప్రాంతాల్లో ప్రస్తుతం శుభకార్యాలు చేయాలన్న ఇళ్లను రిపేర్లు చేసుకోవాలన్న చాలా ఇబ్బందులు పడుతున్నారని స్పీకర్ దృష్టికి తీసుకుని వెళ్లారు. చిన్న పని చేసిన ఎండోమెంట్ వారి వెళ్లి నివాసులకు ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. అక్కడ నివాసాలకి 10, 20 రిజిస్ట్రేషన్లు అయ్యాయి, వారు చేసిన తప్పు ఏం లేదు, ఆ చుట్టుపక్కల ఉన్న చిన్న చిన్న దేవాలయాలకు సంబంధించిన భూములను ఆ ఇళ్లను నిషేధిత జాబితాలో చేర్చారని వంశీకృష్ణ శ్రీనివాస్ వివరించారు. తొందరగా ఆ సైలెను ముఖ్యమంత్రి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి తెప్పించుకొని నిషేధిత జాబితా నుంచి నివాసాలను డిలీట్ చేయాలనీ స్పీకర్ ద్వారా కోరారు. అన్ రిజిస్టర్ నుంచి రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పిస్తే లోన్లు ఇతర కార్యకలాపాలు చేసుకుంటారన్నారు. అప్పటివరకైనా చిన్నచిన్న తమ చిన్న చిన్న పనులు చేసుకునే అవకాశాన్ని అధికారుల ద్వారా కల్పించేల చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసరమైన సమస్య కాబట్టి తొందరగా సౌత్ నియోజకవర్గంలో ఎండోమెంట్ భూ సమస్యల ఫైల్ తెప్పించుకొని పరిష్కరించాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు కోరారు.

# చిత్తలూరులో శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**చేజర్ల, (రాజధాని వార్తలు):** చేజర్ల మండలం చిత్తలూరు గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో శనగల కొనుగోలు కేంద్రాన్ని మార్క్‌ఫెడ్ డీఎం పవన్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నిర్దేశించిన మార్క్‌ఫెడ్ గిట్టుబాటు ధరకు రైతుల నుంచి శనగలు కొనుగోలు చేస్తామని తెలిపారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ తమ పంటను నేరుగా మార్క్‌ఫెడ్ ద్వారా విక్రయించుకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ శివ నాయక్ మాట్లాడుతూ రైతులు సీఎమ్ యాప్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని, తేమశాతం సరి చూసుకొని పంటను తీసుకు రావాలని కోరారు. సెనగలు అమ్మిన ప్రతి రైతు బయోమెట్రిక్ నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి.ఎస్. హిమబిందు, ప్రైమరీ అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ వీరరాఘవరెడ్డి, రైతులు పాల్గొన్నారు.



# మరిడమ్మ అమ్మవారికి బంగారు, వెండి పుష్పాలతో పూజలు



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం మరిడమ్మ అమ్మవారికి బంగారు, వెండి పుష్పాలతో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచి తొలుత మరిడమ్మ అమ్మవారికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం బంగారు, వెండి పుష్పములతో ఆసాదులు, వేదపారాయణదారులు పూజ, అర్చన కార్య క్రమములు జరిపించారు. శుక్రవారం అమ్మవారికి ప్రీతి కరమైన రోజు కావడంతో ప్రత్యేక పూజలను చేపట్టగా ఈ పూజల్లో భక్తులు, మహిళలు పాల్గొనగా వారికి ఆలయ అధికారులు పులిహోర ప్రసాద వితరణ చేపట్టారు. ఈ పూజలను దేవాదాయ సహాయ కమీషనర్, ఆలయ కార్యనిర్వహణాధికారిణి కె విజయలక్ష్మి పర్యవేక్షించారు.

# కిమ్స్ ఆవరణలో మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు

**- ప్రపంచ తెలుగు మహాసభల ఏర్పాట్లపై సమీక్షించిన కలెక్టర్, ఎస్పీ**



**అమలాపురం, (రాజధాని వార్తలు):** తెలుగు భాష విశ్వ వ్యాప్తంగా మరింత వ్యాప్తి చెందేలా యువతలో తెలుగు భాషపై ఆసక్తి పెంపొందేదుకు మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు వేదికగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. శుక్రవారం కాట్రేనికోన మండలం చెయ్యేరులో హెలిప్యాడ్ స్థల పరిశీలన, హెలిప్యాడ్ ఏర్పాటు పనులను, వేదిక ప్రాంతమైన కిమ్స్ ప్రాంగణాన్ని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, జిల్లా ఎస్పీ రాహుల్ మీనాలు అధికారులతో కలిసి పరిశీలించి ఏర్పాట్లపై ఇంజనీర్లకు పలు సూచనలు, ఆదేశాలు జారీచేశారు. ఈనెల 28, మార్చి 1వ తేదీ శని, ఆదివారాలలో స్థానిక కిమ్స్ ప్రాంగణంలో నిర్వహించనున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభలకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్, ఒరిస్సా గవర్నర్ కంభంపాటి హరి హాజరవుతున్న నేప థ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలి పారు. రాష్ట్రాల గవర్నర్లతో పాటుగా పొరుగు రాష్ట్రాలు, ఇతర దేశాలు నుండి అతిరథమహా రధులు, వివిధ రంగాలకు చెందిన సెలబ్రిటీలు వస్తున్న నేపథ్యంలో కిమ్స్ ప్రాంగణ మునందు సభాస్థలి అతిథి గృహాల ఏర్పాట్లను వారు పరిశీలించి ఎటువంటి లోపాలకు తావు లేకుండా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి తెలుగు వాడు ఈ మహా సభల విజయానికి తన వంతు సహకారం అందించాలని ఆకాంక్షించారు. మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు విజయవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం, నిర్వహణ కమిటీ విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేపట్టిందన్నారు. కిమ్స్ ప్రాంగణంలో జరగవలసిన ఏర్పాట్లపై, చేయవలసిన పనులపై అధికారులు కిమ్స్ ప్రతినిధులతో సమీక్షించి పలు సూచనలు చేశారు. రెండు రోజులపాటు సుదీర్ఘంగా నిర్వహించే చర్చోపచర్చల్లో అతిథులకు ఆత్మీయ ఆహ్వానం, వసతి ఏర్పాటు, వేదిక వద్దకు తోడ్కొని రావడం, గౌరవంగా సాగనంపడం తదితర అంశాలపై కిమ్స్ కార్యవర్గానికి అధికారులకు జిల్లా కలెక్టర్, ఎస్పీ దిశ, నిర్దేశం చేశారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాకే తలమానికంగా, కనీవినీ ఎరగని రీతిలో జరగబోతున్న ఇటువంటి మహోత్తర కార్యక్రమములో పలువురు భాషాభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి వైభవాన్ని ప్రదర్శించడమే ఈ మహాసభల ముఖ్య ఉద్దేశ్యమన్నారు. దేశ విదేశాల నుంచి వచ్చే అతిథుల కోసం వసతి, రవాణా, భోజన సదుపాయాలు సమర్థవంతంగా ఏర్పాటు చేయబడ్డాయన్నారు. ప్రముఖ కవులు, రచయితలు, పండితులు పాల్గొనే సాహిత్య సదస్సులు, చర్చా వేదికలు ఫలవంతంగా నిర్వహించాలన్నారు. తెలుగు భాషా అభివృద్ధి, భవిష్యత్ దిశలపై చర్చలు, అరుదైన గ్రంథాల ప్రదర్శనలు నిర్వహిస్తారన్నారు. ఈ కార్య క్రమంలో కిమ్స్ ఆస్పత్రి అధినేత కలిదిండి రవి కిరణ్, పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్లు పులి రామకృష్ణారెడ్డి, డిఈ అన్యం రాంబాబు, ఆర్ అండ్ బి ఇంజనీర్లు జిల్లా ఉద్యాన అధికారి బి వి రమణ, బండారు రామమోహన్‌రావు, కిమ్స్ ఏవో మోహన్ రాజు, కాట్రేని కోన తాసిల్దార్ రవి కిరణ్, తహసిల్దార్ దివాకర్ పాల్గొన్నారు.

# అలాంటి వారిని దగ్గరకు రానివ్వకండి..!



బాలీవుడ్ స్టార్ హీరోయిన్, ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ ప్రస్తుతం పార్లమెంట్ సభ్యురాలిగా మరింత బిజీగా ఉంది. సినిమాల విషయంలో గతంలో ఉన్నంత స్పీడ్ కనిపించడం లేదు. కానీ సోషల్ మీడియాలో మాత్రం రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేయడం, మంచి కొటేషన్స్ ను పంచుకోవడం చేస్తుంది. అంతేకాకుండా పార్లమెంట్‌లో తాను మాట్లాడిన వీడియోలను కూడా కంగనా షేర్ చేసుకుంటూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. స్వతహాగానే ఫైర్ బ్రాండ్ అయిన కంగనా రనౌత్ పార్లమెంట్‌లో సత్తా చాటుతోంది. ఆమె ఎప్పటికప్పుడు ప్రజల సమస్యల గురించి మాట్లాడుతూ, ప్రతిపక్ష నాయకులను ఎండగడుతూ చేస్తున్న ఉపన్యాసాలు వైరల్ కావడం మనం చూస్తూనే ఉన్నాం. తాజాగా మరోసారి సోషల్ మీడియాలో కంగనా గురించి ప్రముఖంగా చర్చ జరగడానికి కారణం ఆమె చేసిన ఒక పోస్ట్ అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సోషల్ మీడియాలో కంగనా.. కంగనా తన తాజా పోస్ట్‌లో... మీరు జీవితంలో ఉన్నత స్థాయికి వెళ్లాలి అనుకున్నప్పుడు, మీకంటే తెలివి ఎక్కువ ఉన్న వారితో సహవాసం చేయండి, అప్పుడే మీరు జీవితంలో అప్‌గ్రేడ్ అవుతారు. అలాంటి వారితో కాకుండా కింది స్థాయి వారితో మీరు సన్నిహితంగా ఉన్నట్లయితే జాంబీలు కనుక ఎలా అయితే కిందకు లాగుతాయో అలాగే మిమ్ములను వారు అలా కిందకు లాగుతారు అంటూ కంగనా వ్యాఖ్యలు చేసింది. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఉన్నత స్థాయికి వెళ్లేందుకు ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందని బలంగా నమ్ముతున్నట్లు ఆమె చెప్పుకొచ్చింది. అందుకోసం తమ స్థాయి వారితో స్నేహం అవసరం అనేది ఆమె అభిప్రాయం. ఈ విషయమై ఆమె అభిమానులు పాజిటివ్‌గా స్పందించారు. కొందరు మాత్రం ఎప్పటిలాగే విమర్శలు చేస్తూ కంగనాకు ఇలాంటి సూక్తులు సెట్ కావు అంటూ ట్రోల్ చేయడం మొదలు పెట్టారు. ఎంపీగా కంగనా బిజీ బిజీ... ఎంపీగా కంగనా రనౌత్ ఎంత బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండటంను ఆమె అభిమానులు సమర్థిస్తూ ఉంటే, కొందరు మాత్రం బాధ్యతగల పదవిలో ఉండి ఎందుకు ఇలా సోషల్ మీడియాలో టైం వేస్ట్ చేస్తున్నారు అంటూ కామెంట్ చేస్తున్నారు. మొత్తానికి కంగనాను ఎప్పటికప్పుడు ఏదో ఒక విషయంలో విమర్శలు చేసేవారు ఉన్నారు. అయితే ఆ విమర్శలను గురించి తాను పెద్దగా పట్టించుకోను అంటూ కంగనా చెబుతూనే ఉంటుంది. సోషల్ మీడియాలో తనకు తోచిన విషయాలను షేర్ చేయడం ద్వారా ఎంతో మందికి కంగనా చేరువ అవుతూ ఉంటుంది. ఇలాంటి వారు మంచి విషయాలు చెబితే మరింత మందికి చేరువ అవుతాయి. జీవితంలో విజయాన్ని సాధించాలని చూసే మంచి మార్గంలో వెళ్లాలి అని, మంచి వారితో స్నేహం చేయాలని కంగనా సూచించడం అభినందనీయం. ఇక హీరోయిన్‌గా కంగనా రనౌత్ సినిమాలను కాస్త తగ్గించింది అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆ మధ్య ఒక సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చినా అది పెద్దగా విజయాన్ని సొంతం చేసుకోలేదు. కంగనా రనౌత్ ప్రస్తుతం ఒక థ్రిల్లర్ సినిమాలో నటిస్తోంది. ఆ సినిమాలో మాధవన్ కీలక పాత్రలో కనిపించబోతుంది. బాధ్యతగల ఎంపీ పదవిలో ఉంది కనుక పాత్రల ఎంపిక విషయంలో ఆచితూచి అడుగు వేస్తున్నట్లుగా ఆమె అభిమానులు చెబుతున్నారు. మరోసారి ఎంపీగా కంగనా గెలిస్తే సినిమా ఇండస్ట్రీకి పూర్తిగా దూరం అయ్యే అవకాశాలు ఉన్నాయని ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు. కంగనా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసే సమయంలో ఇండస్ట్రీలో ఆమెకు చాలా మంది శత్రువులు ఉండేవారు, ఆమె ముక్కుసూటితనం కారణంగా ఆమెను చాలా మంది టార్గెట్ చేసి విమర్శలు చేయడం, ఆమె వాటికి తీవ్రంగా స్పందించడం జరిగేది. ఇప్పుడు అవి కాస్త తగ్గాయని చెప్పాలి.


# వ్యక్తిగత జీవితంపై చర్చ అనవసరం.. విజయ్ పార్టీ అధికారిక ప్రకటన



తమిళ చిత్రసీమలో అగ్ర కథానాయకుడిగా వెలుగొందుతూ.. రాజకీయాల్లోకి అడుగు పెట్టిన దళపతి విజయ్ వ్యక్తిగత జీవితంపై గత కొంతకాలంగా విస్తృతమైన ప్రచారం సాగుతోంది. ఆయన విడాకుల గురించి సోషల్ మీడియా సహా కొన్ని ప్రధాన వార్తా సంస్థల్లో వస్తున్న వార్తలపై విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కజగమ్ (టీవీకే) పార్టీ తొలిసారిగా అధికారికంగా స్పందించింది. తమ నాయకుడి గురించి సాగుతున్న ఈ ప్రచారంపై పార్టీ వర్గాలు అత్యంత స్పష్టమైన, కచ్చితమైన ప్రకటనను విడుదల చేస్తూ...అనవసరమైన ఊహాగానాలకు ముగింపు పలకాలని ప్రయత్నించాయి. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో తమ నాయకుడి వ్యక్తిగత జీవితం గురించి చర్చించడం పూర్తిగా 'అనవసరం' అని పార్టీ కుండబద్దలు కొట్టింది. ఎవరికైనా వ్యక్తిగత విషయాలు కేవలం వారికి మాత్రమే సంబంధించినవని.. వాటిని అందరూ గౌరవించాల్సిన బాధ్యత ఉందని పార్టీ గుర్తు చేసింది. ఒక వ్యక్తి వ్యక్తిగత ఎంపికలు లేదా నిర్ణయాలను బహిరంగ చర్చల్లోకి లాగడం సరికాదని.. ప్రతి ఒక్కరి ప్రైవసీని కాపాడటం ప్రజాస్వామ్యంలో కనీస ధర్మమని పార్టీ అభిప్రాయపడింది. ప్రస్తుతం పార్టీ దృష్టి మొత్తం కేవలం ప్రజా సేవ, రాజకీయ కార్యకలాపాలపైనే ఉందని టీవీకే స్పష్టం చేసింది. వ్యక్తిగత విషయాల కంటే ప్రజలపై ప్రభావం చూపే అతిపెద్ద సామాజిక సమస్యలు ఎన్నో ఉన్నాయని.. వాటిపై చర్చించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. వచ్చే ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో.. ఇది పార్టీ విధానాలు.. సుపరిపాలన.. ప్రజల అభివృద్ధి గురించి ఆలోచించాల్సిన సమయమే తప్ప.. ఇలాంటి పుకార్ల గురించి కాదని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసింది. మద్దతుదారులు, సామాన్య ప్రజలు ఇలాంటి వ్యక్తిగత అంశాల వైపు మళ్ళి పక్కదారి పట్టవద్దని పార్టీ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసింది.

సమాజానికి మేలు చేసే రాజకీయ లక్ష్యాల సాధనపైనే అందరూ ఏకాగ్రత వహించాలని పిలుపునిచ్చింది. రాజకీయాలపైనే దృష్టిని కేంద్రీకరించాలని, ప్రజల సమస్యల పరిష్కారమే తమ తదుపరి అజెండా అని పార్టీ స్పష్టం చేసింది. ఈ స్పందన ద్వారా ప్రజల దృష్టిని మళ్ళీ కీలకమైన రాజకీయ అంశాల వైపు మళ్ళించే ప్రయత్నం చేస్తోంది. అయితే పార్టీ ఈ స్థాయిలో స్పందించినప్పటికీ దళపతి విజయ్ మాత్రం తన వ్యక్తిగత జీవితంపై ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం. ఆయన మౌనంగానే ఉన్నా.. పార్టీ మాత్రం తమ ప్రాధాన్యత 2026 ఎన్నికల పోరాటం, ప్రజా సంక్షేమమే అని చాటి చెప్పింది. ఈ అధికారిక ప్రకటనతో గందరగోళంలో ఉన్న పార్టీ కార్యకర్తలకు ఒక స్పష్టత వచ్చినట్లయింది. రాబోవు తమిళనాడు ఎన్నికల్లో టీవీకే పార్టీ గెలుపును ఈ గందరగోళం ప్రభావితం చేయబోతోందా? వేచి చూడాలి.

# పరమ్ సుందరిపై కలిదాస్ జయరామ్ సెన్సేషనల్ కామెంట్స్





బాలీవుడ్ సినిమాల్లో దక్షిణ భారతీయుల రిప్రెజెంటేషన్ పై తరచుగా విమర్శలు వినిపిస్తుంటాయి. కొన్నిసార్లు అతిగా, మరికొన్నిసార్లు డైరెక్ట్ స్టీరియోటైప్‌ల రూపంలో చూపించడం ప్రేక్షకుల్లో అసంతృప్తిని కలిగిస్తోంది. ఇటీవల రిలీజైన బాలీవుడ్ మూవీ పరమ్ సుందరి ఈ అంశంపై మరోసారి చర్చకు దారి తీసింది. తమిళ, మలయాళ సినిమాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కలిదాస్ జయరామ్ ఈ సినిమాపై తన అభిప్రాయాన్ని బహిరంగంగా వ్యక్తం చేశారు. పరమ్ సుందరి సినిమాపై ఆయన చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విస్తృత చర్చకు దారి తీశాయి.

ఎంతో మంది ఆడియన్స్ కూడా ఆయన అభిప్రాయానికి మద్దతు తెలుపుతున్నారు. జాన్వీ కపూర్, సిద్ధార్థ్ మల్హోత్రా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు తుషార్ జలోతా దర్శకత్వం వహించగా, మడోక్ ఫిల్మ్ పరమ్ సుందరి సినిమాను నిర్మించింది. నార్త్ అబ్బాయి, సౌత్ అబ్బాయి మధ్య జరిగే మీట్- క్యూట్ ప్రేమ కథగా తెరకెక్కిన పరమ్ సుందరిలో సంస్కృతిని ప్రతిబింబించే విషయంలో లోపాలున్నాయని ఎంతో మంది అభిప్రాయపడగా, జయరామ్ ఈ సినిమా గురించి చాలా దారుణమైన వ్యాఖ్యలు చేశారు. రీసెంట్ టైమ్స్ లో తాను చూసిన సినిమాల్లో ఈ సినిమానే అత్యంత నిరాశ కలిగించిన సినిమా అని, ముఖ్యంగా సౌత్ ఇండియన్ కల్చర్, సంప్రదాయాలను సరదాగా చూపించే ప్రయత్నం చేయడం ఎంతో బాధాకరమని ఆయన వ్యాఖ్యానించారు. కల్చర్ ను సరదాగా మార్చడం కాకుండా, దాన్ని గౌరవంగా చూపించాల్సిన బాధ్యత సినీ మేకర్స్‌దే అనే భావాన్ని కూడా జయరామ్ వ్యక్తపరిచారు. కాగా ఈ విషయంలో ఎంతోమంది ఫ్యాన్స్ ఆయన అభిప్రాయానికి మద్దుతు తెలిపారు. కొన్ని సీన్స్ లో చూపించిన అంశాలు దక్షిణ భారత జీవనశైలిన తప్పుగా చూపించాయని వారు పేర్కొన్నారు. ఉత్తర భారతీయుల్లో సాధారణంగా ఉన్న కొన్ని అపోహలను కథలో నేరుగా వినియోగించడం వల్ల అసహజత పెరిగిందని విమర్శకులు అభిప్రాయపడ్డారు.

# ఎర్ర చీరలో ఆకట్టుకుంటున్న రుక్మిణీ..



'సప్త సాగరాలు దాటి' సినిమాతో కుర్రాళ్ల గుండెల్లో అలజడి సృష్టించిన కన్నడ కస్తూరి రుక్మిణి వసంత్, ఇప్పుడు సోషల్ మీడియాలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది. పద్ధతైన చీరకట్టులో, పక్కింటి అమ్మాయిలా కనిపిస్తూనే తన కళ్లతో మాయ చేసే ఈ బ్యూటీ, తాజాగా ఎర్ర చీరలో మెరిసిపోతూ షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. కేవలం అందంతోనే కాదు, అద్భుతమైన నటనతో సౌత్ ఇండియాలోనే క్రేజీ హీరోయిన్‌గా మారిపోయిన రుక్మిణి వసంత్ లేటెస్ట్ ఫోటోషూట్ విశేషాలు మీకోసం. సోషల్ మీడియాలో రుక్మిణి వసంత్ షేర్ చేసిన లేటెస్ట్ ఫోటోలు నెటిజన్ల మనసు దోచుకుంటున్నాయి. ముఖ్యంగా రెడ్ చీరలో ఆమె కనిపిస్తున్న తీరు చూస్తుంటే 'అందానికి నిలువెత్తు రూపం'లా అనిపిస్తోంది. ఇక అచ్చమైన సాంప్రదాయ కట్టులో, మినిమమ్ మేకప్‌తో ఆమె పంచుకున్న ఈ ఫోటోలు చూసి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. 'బీర్బల్' సినిమాతో మొదలైన ఆమె ప్రయాణం, నేడు సోషల్ మీడియాలో మిలియన్ల కొద్దీ ఫాలోయింగ్‌ను తెచ్చిపెట్టింది. ఒక్క ఫోటోతోనే ఇంటర్నెట్‌ను షేక్ చేయడం ఈ వయ్యారికి వెన్నతో పెట్టిన విద్యగా మారింది. రుక్మిణి వసంత్ అంటే టక్కున గుర్తుకు వచ్చేది 'సప్త సాగరాలు దాటి' సినిమా. ఈ చిత్రంలో తన నటనతో తెలుగు ప్రేక్షకులను కూడా మాయ చేసింది. మొదటి సినిమాతోనే హిందీలో అప్ స్టైర్స్ వంటి చిత్రాల్లో అవకాశం దక్కించుకున్న ఈ బ్యూటీ, ఇప్పుడు సౌత్ ఇండస్ట్రీలో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారిపోయింది. కన్నడలో శ్రీమురళి సరసన 'భఘీర' చిత్రంలో నటించి మెప్పించడమే కాకుండా, తెలుగులో నిఖిల్ సరసన 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' చిత్రంతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. తన సహజ సిద్ధమైన నటన, గ్లామర్‌తో వరుస ఆఫర్లను సొంతం చేసుకుంటూ స్టార్ ఇమేజ్ వైపు దూసుకుపోతోంది. ప్రస్తుతం రుక్మిణి వసంత్ పేరు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంటోంది. సప్త సాగరాల మ్యూజిక్ లాగే ఆమె క్రేజ్ కూడా సౌత్ ఇండియా మొత్తం మార్మోగుతోంది. స్టార్ హీరోల సినిమాల నుంచి భారీ ప్రాజెక్టుల వరకు ఈమెకు వరుసగా ఆఫర్లు క్యూ కడుతున్నాయి. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలను ఎంచుకుంటూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. ఈ ఎర్ర చీర ఫోటోలు చూస్తుంటే, టాలీవుడ్‌లో మరిన్ని క్రేజీ ఆఫర్లు ఈ బ్యూటీ తలుపు తట్టడం ఖాయమనిపిస్తోంది.

# మార్చి 3 నుండి ఆలయ ప్రతిష్టా మహోత్సవం




**విజయనగరం, (రాజధాని వార్తలు):** ప్రముఖ భారతీయ తత్త్వ దర్శన కేంద్రం శ్రీక్షేత్రంలో కొలువైయున్న అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి దేవాలయంలో మార్చి 3 నుండి 6వ తేదీ వరకు శ్రీ శ్రీ శ్రీ సుదర్శన నారసింహ స్వామివారి ఆలయ ప్రతిష్టా మహోత్సవములు నిర్వహిస్తున్నట్లు దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ, ఉమాదేవి దంపతులు పేర్కొన్నారు. ఈ రోజు ఉదయం దేవాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆహ్వాన ప్రతులను ఆవిష్కరించి మాట్లాడుతూ 3వ తేదీ రాత్రి 7 గంటల 45 నిమిషాల నుండి శ్రీ విష్వక్సేన ఆరాధన, భగవత్ పుణ్యాహవచనం, పరిషత్, ప్రతిష్టా సంకల్పం, 4వ తేదీ సాయంత్రం 6 గంటలకు వేదపారాయణ, నిత్య విశేష, హవనములు, జలాధివాసం, సోమ కుంభావాహన, మంగళాశాసనం, 5వ తేదీ ఉదయం 7 గంటలకు ప్రత్యక్ష వాస్తురచన, అర్చనాది హోమం, ఛాయాదివాసం, క్షీరాధివాసం, యాగశాలార్చన, నిత్య విశేష హోమములు, మూర్తి, కళ మరియు గళంత్రికా కుంభ మంటప వాహపాలు, సాయంత్రం 6 గంటల నుండి వేద పారాయణ, యాగశాలార్చన, ప్రతిష్టా మూర్తులకు పంచామృతాభిషేకం, శుద్ధి, నిత్య విశేష హోమములు చక్రాబ్జ మండలార్చన, న్యాస పూర్వక హోమములు, మంగళాశాసనము, 6వ తేదీ ఉదయం 6 గంటలకు యాగశాలార్చన, నిత్య విశేష హోమములు మహా పూర్ణాహుతి, గర్తన్యాసము, యంత్ర, విగ్రహ మరియు శిఖర ప్రతిష్ట, కళావాహన, ప్రథమ ఆరాధన, అష్ట మంగళదర్శనం, వేద స్వస్తి, భక్తులకు సర్వదర్శనం, కంకణ విసర్జన, మహదాశీర్వచనము, మంగళాశాసనము ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దుర్గా అశ్విన్, స్వప్న, రమ్య, అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, అంపోలు లక్ష్మీ నరసింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యం

## - ఐటీడీఏ ఇంచార్జి పీఓ పవార్ స్వప్నిల్ జగన్నాథ్

**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** పార్వతీపురం ఐటీడీఏ కార్యాలయంలోని గిరిమిత్ర హాలులో శుక్రవారం జరిగిన 'గిరిజన పీజీఆర్ఎస్' కార్యక్రమానికి స్పందన లభించింది. ఐటీడీఏ ఇంచార్జి ప్రాజెక్ట్ అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్ గిరిజనుల నుండి నేరుగా వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 5 ప్రధాన వినతులు అధికారుల దృష్టికి వచ్చాయి. వినతులను పరిశీలించిన అనంతరం పీఓ మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతాల్లోని ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలు, ఉపాధి మరియు సంక్షేమ పథకాలకు సంబంధించిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాధితులు అందజేసిన కొన్ని కీలక వినతులు ఇలా ఉన్నాయి. అవి రీ-సర్వేలో భాగంగా పట్టాదారు పాసు పుస్తకంలో నాసిక వెంకటేశ్వర్లు పేరు నమోదు చేసి, 1బి మంజూరు చేయాలని పార్వతీపురం మండలం లడికివలస నుంచి నాసిక పార్వతి ఫిర్యాదు చేశారు. కువి భాషా వాలంటీర్లను నియమించాలని కోరుతూ సాలూరు మండలం పగులుచెన్నూరు నుంచి కూనేటి కృష్ణ, జి ఎల్ పురం మండలం గోరాడ నుంచి తాడంగి రాజేష్‌లు వినతి పత్రం అందజేశారు. చేపల చెరువుల



వేలం, పన్నుల విషయంలో పంచాయతీ కార్యదర్శుల తీరుపై గరుగుబిల్లి మండలం సీతారాంపురం గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.లిపాడి పశువుల కొనుగోలుకు రుణాలు మంజూరు చేయాలని కోరుతూ గరుగుబిల్లి మండలం కొత్తపల్లికి చెందిన గిరిజనులు విన్నవించుకున్నారు. అందిన ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేసి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పీఓ స్వప్నిల్ జగన్నాథ్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీఏవో మురళీధర్, వివిధ శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య రంగ అభివృద్ధి పనులు వేగవంతం కావాలి : జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి




**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** జిల్లాలో నిర్మితమవుతున్న వివిధ ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులు, వైద్య రంగ అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి ఇంజినీర్లను ఆదేశించారు. పనుల్లో నాణ్యత లోపించరాదని, నిర్ణీత గడువుకు ముందే సిద్ధం చేయాలని దిశా నిర్దేశం చేశారు. (APSMIDC) ఆంధ్రప్రదేశ్ స్టేట్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా జిల్లాలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టుల పురోగతిపై జిల్లా కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్‌లో వీడియో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో APSMIDC ద్వారా చేపట్టిన వివిధ వైద్య మౌలిక సదుపాయాల పనుల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. పాలకొండలో నిర్మిస్తున్న 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ పనులు మరియు సాలూరు, కురుపాం ప్రాంతాల్లో జరుగుతున్న ఇతర అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పార్వతీపురం, సీతంపేటలలో నిర్మిస్తున్న మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను మరింత వేగవంతం చేసి, గడువుకు ముందే సిద్ధం చేయాలని ఆదేశించారు. దీనికోసం ఫినిషింగ్ పనులు, మెడికల్ గ్యాస్ పైప్‌లైన్ సిస్టమ్, ఆపరేషన్ థియేటర్ల పనులను వేగవంతం చేయాలన్నారు. సీతంపేటలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 30 పడకల నుండి 100 పడకలకు పెంచే పనులు దాదాపు పూర్తి కానున్నందున, మిగిలి ఉన్న ఎస్.టి.పి, పాత బ్లాక్ రిపేర్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. భవన నిర్మాణాలతో పాటు కాంపౌండ్ వాల్స్ మరియు ఇతర పెండింగ్ పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని, ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా. జి.నాగభూషణరావు, జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డా. నాగశివజ్యోతి, APSMIDC ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా సాయి విద్యానికేతన్ స్కూల్ వార్షికోత్సవం వేడుకలు

## - అలరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు



**గూడూరు, (రాజధాని వార్తలు):** సాయి విద్యానికేతన్ పాఠశాల స్థాపిం చిన నాటి నుండి ప్రతి సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధి స్తున్నామని ఇంకా మరికొన్ని ప్రాంతాల్లో బ్రాంచ్‌లు త్వరలో ఏర్పాటు చేస్తున్నామని పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు వెల్లడించారు. గూడూరు పట్టణంలోని డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్లో సాయి విద్యానికేతన్ పాఠశాల ఐదో వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులతో డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్లో సందడి వాతావరణం నెలకొంది. కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాల స్థాపించిన నాటి నుండి ఉత్తమ విద్యను అందిస్తూ గత సంవత్సరం స్టేట్ ర్యాంకు కూడా సాధించడం జరిగిందని గుర్తు చేశారు. అదేవిధంగా జూనియర్ కాలేజీలో ఈ సంవత్సరం జీ ఈ ఈ మెయిన్స్‌లో 5గురు విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని రాబోయే రోజుల్లో మరికొన్ని ప్రాంతాల్లో బ్రాంచ్‌లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు ఇలాగే తమ సహకారం అందించాలని కోరారు.

# జనగణన ప్రక్రియ గడువుకు ముందే పూర్తి చేయాలి

## - అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి







**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** జిల్లాలో చేపట్టబోయే జనగణన (సెన్సస్) 2027 ప్రక్రియను నిర్ణీత గడువుకు ముందే పూర్తి చేసేలా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి మండల అధికారులకు పిలుపునిచ్చారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ కు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ, మండల అధికారులు సమన్వయంతో పనిచేయాలని హితవు పలికారు. గడువు వరకు వేచి ఉండకుండా ముందస్తు ప్రణాళికతో పని చేయడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాదించవచ్చని కలెక్టర్ ఉద్బోదించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపడుతున్న జనగణన నమోదు ప్రక్రియ మరియు ఇప్పటికే జరుగుతున్న కుటుంబ సర్వే వంటి కీలక కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు క్షేత్రస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భారత జనగణన 2027పై జిల్లా, మండల స్థాయి ఛార్జ్ అధికారులు, క్లరికల్, టెక్నికల్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జనగణన 2027 ప్రక్రియ ప్రారంభం కానుందని, ఈ మేరకు మూడు రోజులు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నట్లు చెప్పారు. సెన్సస్ కార్యక్రమాన్ని చేపట్టే ముందు, దానిపై అధికారులకు సంపూర్ణ అవగాహన తప్పనిసరిగా ఉండాలన్నారు. అలాగే యాప్ ద్వారా చేపట్టనున్న ఈ పనిని సంతోషంగా చేసేలా దిగువ స్థాయి సిబ్బందికి సరైన శిక్షణ ఇవ్వాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లో నివసించే వారికి, వారి భాషలో అర్థమయ్యేలా వీడియోను తయారుచేసి అవగాహన కల్పించాలని అన్నారు. ఏప్రిల్ 16 నుంచి 30వ తేదీ వరకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ జరగాలని, ఇందుకోసం ఏప్రిల్ 10వ తేదీలోగా దిగువ స్థాయి సిబ్బందికి ఎన్యూమరేషన్ పట్ల పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పనులు వేగవంతం చేయడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నిర్లక్ష్యధోరణి పనికిరాదని హితవు పలికారు. మే నెలాఖరు నాటికి జనగణన ప్రక్రియ పూర్తి కావాలని ప్రభుత్వ అదేశాలు ఉన్నప్పటికీ, సమష్టి కృషతో మే నెల మొదటి వారానికే జిల్లాలో జనగణన పూర్తికావాలని కలెక్టర్ వివరించారు. జనగణన సర్వే ప్రక్రియను సులభతరంగా చేపట్టేలా అవసరమైన పలు సూచనలను, మార్గదర్శకాలను కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు వివరించారు. ప్రభుత్వ అధికారి నుంచి గ్రామస్థాయి సర్పంచ్ వరకు అందరూ ప్రజా సేవకులేనన్న విషయాన్ని అధికారులు గుర్తెరగాలని అన్నారు. అందరినీ కార్యక్రమంలో భాగస్వాములను చేయడం వలన పనులు సులభతరం కాగలవని తెలిపారు. మీకు అప్పగించిన బాధ్యతలను సరదాగా, సంతోషంగా చేసేలా ఆలోచన చేసుకోవాలని, తద్వారా గడువుకు ముందే లక్ష్యాలు సాదించగలరని, ఆ దిశగా అధికారులు భాధ్యతతో విధులు నిర్వర్తించి, గడువుకు ముందే లక్ష్యాలు సాధించి జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్ డైరక్టరేట్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ (ఏపీ) జాయింట్ డైరక్టర్ బి.వి.ఎల్.సాయి శేఖర్, సెన్సస్ జిల్లా ఇన్ చార్జ్ బి.కేశవరావు, వనిత, విభవ లక్ష్మీ, రేవతి, జోషిన్, ఎంపీడీఓలు, తహశీల్దార్లు, మునిసిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సాహితీ సదస్సులో పాల్గొన్న శ్రీలక్ష్మి

**విజయనగరం, (రాజధాని వార్తలు):** మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగుశాఖ ఆధ్వర్యంలో మెరీనా ఆవరణలో రజతోత్సవ ప్రాంగణంలో ఫిబ్రవరి 25 నుంచి 27వ తేదీ వరకు జరిగిన అంతర్జాతీయ సాహితీ సదస్సు లో విజయనగరం జిల్లాకు చెందిన రచయిత సాహితీవేత్త చివుకుల శ్రీ లక్ష్మి పాల్గొన్నారు. గురు దర్శనం అనే అంశంపై పత్ర సమర్పణ చేయడంతో పాటు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా చేశారు గురు దర్శనం గురించి మాస్టర్ శార్వరీ రాసిన గురు గీత, మహా గురు విశ్వ దర్శనం, గురు దర్శనం అనే నాలుగు పుస్తకాలు చదివి వాటి సారాంశాన్ని వ్యాస పూర్వకంగా సమర్పించారు. ఈ సమావేశంలో పలువురు



ప్రముఖులు, సాహితీవేత్తలు పాల్గొన్నారు.

# రెవెన్యూ ఎంప్లాయిస్ జేఏసీ మండల కమిటీ ఏకగ్రీవం




**కాజులూరు, (రాజధాని వార్తలు):** అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో కాజులూరు మండల కమిటీ ఎన్నిక ప్రజాస్వామ్య పద్ధతిలో ఏకగ్రీవంగా నిర్వహించారు. దీనిలో కమిటీ చైర్మెన్‌గా మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి వేగేశ్వరరావు, కో-చైర్మెన్‌గా ఎంఈవివి సత్యనారాయణ, కన్వీనర్‌గా ఎం శ్రీరాములు, కోశాధికారిగా మండల సర్వేయర్ టి శ్రీనివాస్‌లు ఎన్నిక కాగా మరో నలుగురు వీర్వోలు అదనంగా వైస్ చైర్మన్‌లుగానూ, మరో ముగ్గురు వీఆర్వోలు సహాయ కార్యదర్శులు గానూ మరికొంత మంది సిబ్బంది కార్యవర్గ సభ్యు లుగానూ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్ మాట్లాడుతూ ఎంప్లాయిస్ జీఏసీ ఏర్పాటు ద్వారా రెవిన్యూ ఉద్యోగుల ద్వారా శాఖ మరింత బలపడుతుందన్నారు. రెవెన్యూ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గౌరవ అధ్యక్షులు మద్దాల బాపూజీ, అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ కార్యదర్శి అనిశెట్టి రామకృష్ణ, వైస్ చైర్మన్ మల్లేష్ అల్లాడి హాజరై ఎన్నికైన కమిటీని అభినందించారు.

# 3న సంపూర్ణ చంద్రగ్రహణం...!

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ అనగా మార్చి 3వ తేదీ మంగళవారం రాత్రి సంపూర్ణ చంద్రగ్రహణం సంభవిస్తున్నట్టు ప్రముఖ జ్యోతిష్య నిపుణులు చీమల కొండ వీరభద్ర ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన తెలుపుతూ కేతు గ్రస్తం, కృష్ణవర్ణం, గ్రస్తోదయ స్వల్ప చంద్రగ్రహణం గా దీనిని పిలుస్తారన్నారు.

ఈ గ్రహణం స్పర్శ కాలం (పట్టు) మధ్యా హ్నం 3:20 గంటలకు జరగనుండగా చంద్రుడు కనిపించడ న్నారు. అలాగే మధ్య కాలంగా సాయం త్రం 5.03 గంటల సమయం ఉ ంటుందన్నారు. ఆరోజు సూర్యాస్థమము సాయంత్రం 6:09 గంటలకు ఉండగా గ్రహణం మోక్షకాలం (విడుపు) రాత్రి 06 :48 గంటలకు ఉంటుందన్నారు. గ్రహణం ఆద్యంత పుణ్యకాలం 39 నిమిషాలు పాటు ఉంటుందన్నారు.

గ్రహణం ప్రభావం :

ఈ గ్రహణం పుబ్బ నక్షత్రం, సింహ రాశినందు సంభవించుచున్నది కావున పుబ్బ నక్షత్ర జాతకులు, సింహ వారు గ్రహణం చూడరాదని, గ్రహణ అనంతరం తరువాత రోజు ఉదయం యధావిధిగా గ్రహణ శాంతి చేసుకోవాలని ఆయన తెలిపారు. ఇంకా గ్రహణం రోజు యధావిధిగా గ్రహణా నంతరం శుద్ధి చేసుకొని రాత్రి ప్రత్యాబ్దికములను నిర్వహించుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనాదులు యధావిధిగా మధ్యాహ్నం 12 గంటల లోపు పూర్తి చేయుట మంచిదన్నారు. 4వ తేదీ బుధవారం గ్రహణ శూల కావున దూరప్రయాణములు చేయరాదని ఆయన తెలిపారు.

గ్రహణశాంతి :

పుబ్బ నక్షత్ర జాతకులు, సింహరాసి వారు జన్మ రాశి, జన్మ నక్షత్ర గ్రహణ దోష నివృత్యర్థం శుభ ఫల ప్రాప్తికొరకు వెండిచే చంద్ర బింబాన్ని, బంగారంతో నాగబింబాన్ని చేయించి 1కేజీ బియ్యం,1కేజీ ఉలవలు, పంచెలచాపు (వస్త్రము), దక్షిణ, ఆవు నేతితో నింపిన రాగి పాత్రతో గ్రహణ అనంతరం తరువాత రోజు ఉదయం బ్రాహ్మణుడికి దానం ఇవ్వాలన్నారు. ఈ విధంగా చేయలేనివారు మహా న్యాస పూర్వక, ఏకాదశ పూర్వక రుద్రాభిషేకం చేయించిన గ్రహణశాంతి కలుగుతుందన్నారు.

గ్రహణ గోచారం :

ఈ సంపూర్ణ చంద్రగ్రహణం తుల, వృశ్చికం, మీనం, మిధున రాశుల వారికి శుభఫలంగా ఉంటుందన్నారు. అలాగే ధనుస్సు, కుంభం, మేషం, కర్కాటక రాశులవారికి మధ్యమ ఫలంగానూ, సింహం, కన్య, మకరం, వృషభం రాశులవారికి అధమఫలం గానూ ఉంటుందన్నారు.

గ్రహణ ఫలితం :

ఈ గ్రహణ ప్రభావం వలన మత విద్వేషాలు అధికంగా ఉంటాయని, సామాన్య ప్రజలకు ఇబ్బం దులు ఏర్పడవచ్చునని, అధికారమున వున్న స్త్రీలు, ఆయుధ నిర్మాణములు చేయువారు, క్షత్రియులు, వ్యాపార రంగమునందు వర్తకులు, ఆశ్మక, అవంతిక, మేఖల దేశములు సమస్యలను ఎదుర్కొం టారన్నారు. దేశ సరిహద్దు ప్రాంతాల్లో యుద్ధ వాతావరణం ఉంటుందని, తపస్సు చేసుకొనువారికి అరిష్టకరమని వీరభద్ర ప్రసాద్ ఈ సందర్భంగా వివరించారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలపై కాకినాడ కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఆందోళన

**- యూనియన్ నాయకుడు అజయ్ కుమార్‌పై హెడ్ కానిస్టేబుల్ పోలు దాడి**

**- హెడ్ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేయాలని కలెక్టర్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత**







**కాకినాడ, (రాజధాని వార్తలు):** గ్రామ పంచాయతీ కార్మికులకు 2026 - 27 రాష్ట్ర బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించాలని, 21 వేల జీతం ప్రభుత్వం చెల్లించాలని, గత పోరాటాల ఫలితంగా ఇచ్చిన ప్రభుత్వ జీవోలను అమలు చేయాలని, టెండర్ల విధానం రద్దు చేయాలని, వివిధ పంచాయతీల్లో బకాయిలు ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా "ఛలో కలెక్టరేట్ కార్యక్రమం పిలుపు కాకినాడలో ఉద్రిక్తతకు దారి తీసింది. యూనియన్ నాయకుడు సి.హెచ్ అజయ్ కుమార్ చెంపపై దాడి చేసి హెడ్ కానిస్టేబుల్ పోలు కొట్టడంతో కార్మికులు ఆగ్రహంతో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు అయితాబత్తుల రామేశ్వర రావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషబాబ్జి, రూరల్ కార్యదర్శి టి రాజా, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు సి.హెచ్ అజయ్ కుమార్, పెంకే వీరభద్రరావు, ఎమ్. వెంకట రమణ వివిధ పంచాయతీల నాయకులు మాట్లాడుతూ నాయకులపై అరాచకంగా ప్రవర్తించిన హెడ్ కానిస్టేబుల్ పోలును వెంటనే సస్పెండ్ చేయాలని వారు జిల్లా ఎస్పీని కోరారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్‌ను యూనియన్ ప్రతినిధి వర్గం కలిసి జిల్లాలో పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరంగా జె.సి దృష్టికి తీసుకు వచ్చారు. స్వచ్ఛ భారత్ అని, పరిసరార పరిశుభ్రత అని వివిధ రకాల పనులు చేస్తున్న పారిశుధ్య కార్మికులకు తినడానికి, జీవించడానికి సరిపడే జీతాలు ఇవ్వడం లేదని, ఇంద్రపాలెం, తూరంగి, రమణయ్యపేట తదితర పంచాయ తీల్లో నెలల తరబడి జీతాలు బకాయిలు ఉన్నాయని అప్పులతో జీవిస్తున్నామని, సంక్షేమ చర్యలు ఏమీ అమలు కావడం లేదని స్థానిక సమస్యలపై అధికారులతో ఒక జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలని యూనియన్ ప్రతినిధి వర్గం జెసిని కోరగా త్వరలో జాయింట్ మీటింగ్ నిర్వహిస్తామని ఆయన హామీ ఇచ్చారు. పారిశుద్ధ్య కార్మికులకు బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించాలని, జీతం 21 వేలకు పెంచాలని, ప్రభుత్వమే జీతాలు చెల్లించాలని, గతంలో ప్రభుత్వం ఇచ్చిన 132, 142, 680 జీవోలను పక్కాగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిహెచ్ విజయ్ కుమార్, వి.చంద్రరావు, వి మారేష్, ఎం రాజు, వి రమేష్, ఎం అప్పారావు, ఎన్ నాగేంద్ర, సత్తిబాబు, ఎన్ పేరమ్మ, ఆదర్శ , వివిధ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సిమ్స్ డైరెక్టర్ కార్యాలయం నందు సిమ్స్ కార్మికులు నిరాహార దీక్షలు



**తిరుపతి, (రాజధాని వార్తలు):** తిరుపతిలోని స్విమ్స్ డైరెక్టర్ కార్యాలయం నందు శుక్రవారం స్విమ్స్ కార్మికులు రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. ఈ దీక్షలను సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి పూలమాల వేసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్విమ్స్‌లో పనిచేస్తున్న సుమారు 800 మంది కార్మికుల న్యాయమైన సమస్యలను సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉంచడం సరికాదని, అధికారులిచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. టీటీడీ ఈఓ ముద్దాడ రవిచంద్ర న్యాయం చేయాలని కోరారు. గత నాలుగు సంవత్సరాలుగా కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం అధికారుల చుట్టూ తిరుగుతూ పలు మార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ పరిష్కారం చూపలేద న్నారు. గత సంవత్సరం జూన్ నెలలో ఆందోళనలు నిర్వహించిన సందర్భంలో మూడు నెలల్లో సమస్యలు పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చి తొమ్మిది నెలలు పూర్తయినా అమలు చేయలేదని విమర్శించారు. తదుపరి కందారపు మురళి మాట్లాడుతూ, కార్మికులు ఏళ్ల తరబడి అధికారులను కలిసి చర్చలు జరిపినా ఫలితం లేకపోవడం బాధాకరం. మూడు నెలల గడువు కోరిన అధికారులు తొమ్మిది నెలలు గడిచినా హామీల అమలులో ముందడుగు వేయలేదన్నారు. పేద కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేయడానికి కార్యాలయ ప్రాంగణంలో అవకాశం లేకుండా భారీ వాహనాలు, అంబు లెన్స్‌లు, బస్సులు, కార్లు నిలిపి నిర్బంధ వాతావరణం సృష్టించడం తగదన్నారు. కష్టపడి పనిచేసే కార్మికులు కూర్చొని తమ గళం వినిపించుకునే హక్కును హరించడం అన్యాయమని తెలిపారు. కార్మికులు చేయని తప్పులకు వార్డుబాయ్‌లుగా పనిచేస్తున్న వారిని శానిటేషన్ వర్కర్లుగా చూపించి వేతనాలు పెరగకుండా చేయడం, కార్పొరేషన్ ద్వారా అందాల్సిన సౌకర్యాలు నిరాకరించడం అన్యాయమని అన్నారు. యాజమాన్యం చేసిన తప్పులను సరిచేసుకుని టీటీడీ బోర్డు సమావేశంలో స్విమ్స్ కార్మికుల సమస్యలను సానుకూలంగా చర్చించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాట తీవ్రత మరింత విస్తరించే పరిస్థితి తలెత్తుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా అధ్యక్షులు సిఐటియు నేతలు సిమ్స్ కార్మికులు పాల్గొన్నారు,

# పరిశుభ్రతతోనే బోధ వ్యాధి నివారణ

**- జిల్లా మలేరియా అధికారి నక్క వెంకటేశ్వరరావు**



**అల్లవరం, (రాజధాని వార్తలు):** పరిశుభ్రతతోనే బోధ వ్యాధిని నివారించవచ్చునని అమలాపురం సబ్ యూనిట్ అధికారి ఎన్ వి రామారావు అన్నారు. జిల్లా మలేరియా అధికారి నక్కా రామారావు ఆదేశాల మేరకు బెండముర్లంక పి హెచ్ సి వద్ద బోధ వ్యాధికి గురైన వారికి శుక్రవారం పైలేరి యా కిట్లను పంపిణీ చేశారు. క్యూలెక్స్ దోమల ద్వారానే పైలేరియా వ్యాధి వ్యాప్తి చెందుతుందని ఇల్లు, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని టైర్లు, ప్లాస్టిక్ పాత్రలు, బాటిల్స్‌లలో నీటిని నిలువ లేకుండా చూడాలని ఆయన ప్రజలను కోరారు. బోధ వ్యాధికి గురైన వారికి పైలేరియా కిట్లను బెండమూరులంక పి.హెచ్.సి వైద్యాధికారి సూర్య నగేష్, వైద్యాధికారిని సుస్వరసాయి అందచేసారు. బోధ వ్యాధి గ్రస్తులకు అంగవైకల్యశీ రాకుండా ముం దస్తు జాగ్రత్తగా ఈ కిట్లను ఎలా ఉపయోగించాలో వైద్యాధికారిని రోగులకు వివరించారు. బోధ వ్యాధి రాకుండా ఉండేందుకు మురుగునీరు నిలువ ఉండకుండా చూడడం, దోమతెరలు వాడడం ద్వారా దోమకాటుకు గురి కాకుండా రక్షణ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఎంపిహెచ్ ఎస్ ఎన్ ఎల్ వి రంగనాధ్, హెల్త్ అసిస్టెంట్లు ఎస్.సత్య నారాయణ, వై.ఏడుకొండలు, ఎల్ వి ప్రసాద్, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగుల విద్యలో మార్పులకు ప్రత్యేక శిక్షణలు




**సామర్లకోట, (రాజధాని వార్తలు):** దివ్యాంగుల విద్యా రంగంలో వస్తున్న నూతన మార్పులను ఉపాధ్యాయులు అందిపుచ్చుకుని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రత్యేక శిక్షణా తరగతులు ఎంతో ఉపయోగపడతాయని పెద్దాపురం ఆర్డీవో కె.శ్రీ రమణి అన్నారు. సామర్ల కోటలోని జిల్లా మహిళా సాధికార సంస్థ అయినా సామర్లకోట టిటిడిసి శిక్షణ కేంద్రంలో పులిమేరు శాంతి వర్ధన విభిన్న ప్రతిభావంతుల పాఠశాల ఆధ్వర్యంలో సుమారు 200 మంది ప్రత్యేక ఉపాధ్యాయులకు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి శాంతి వర్ధన సంస్థ డైరెక్టర్ రాయవరపు వీరబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీ రమణి మాట్లాడుతూ దివ్యాంగుల సేవలో శాంతి వర్ధన సంస్థ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ప్రత్యేక విద్యలోనైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా ఉపాధ్యాయులు విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధికి మరింత తోడ్పడ గలరన్నారు. ఈటీసీ ప్రిన్సిపాల్ వరప్రసాదరావు, సమగ్ర శిక్ష ఐఈ కోఆర్డినేటర్ గిరిప్రసాద్, వికలాంగుల సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ ఏవై శ్రీనివాస్‌లు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు నిర్వ హించడం అభినందనీయమన్నారు. ప్రత్యేక విద్య అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని వారు పేర్కొన్నారు. శాంతి వర్ధన సంస్థ డైరెక్టర్ రాయవరపు వీరబాబు మాట్లాడుతూ సీఆర్ఈ ప్రోగ్రామ్ తమ సంస్థకు రావడం ఆనందంగా ఉందన్నారు. శిక్షణలో పాల్గొనే ఉపాధ్యాయులకు మూడు రోజుల పాటు భోజనం, వసతి సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాయవరపు సత్య, రీహాబిలిటేషన్ అడ్మినిస్ట్రేటర్ కె.ప్రవీణ్ కుమార్, దరేంద్ర రెడ్డి, ప్రత్యేక ఉపాధ్యాయులు పెద్దిరాజు, బండి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పీఠాధిపతికి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడుచే సత్కారం

**- సమాజంలో నైతిక ఆధ్యాత్మిక చింతన పెంపొందించండి : ఎస్.సి.వి.నాయుడు**



**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తి శుక బ్రహ్మ ఆశ్రమం పీఠాధిపతులు శ్రీ విద్యా స్వరూపానంద గిరి స్వామిజీని మాజీ శాసనసభ్యులు నాయుడు ఘనంగా సత్కరించారు. ఆశ్రమ పీఠాధిపతి విద్యా స్వరూపానంద స్వామి పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే ఎస్సివి నాయుడు పీఠాధిపతిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆశ్రమ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ఏప్రిల్‌లో నిర్వహించే ఆశ్రమ వార్షికోత్సవాలు తదితర అంశాలపై చర్చించారు. శుక బ్రహ్మ ఆశ్రమం చేపట్టే ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తామని మాజీ ఎమ్మెల్యే ఎస్సివి నాయుడు హామీ ఇచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో సమాజంలో నైతిక విలువలు పెంపొందించి, ఆధ్యాత్మిక చింతనతో సత్ప్రవర్తనతో ప్రతి వ్యక్తి నడుచుకునేలా చేసే గురుతర బాధ్యతలు ఆశ్రమ పీఠాధిపతులు తీసుకోవాలని, ధార్మిక ప్రచారాలు విస్తృతంగా నిర్వహించాలని ఎస్సివి నాయుడు కోరారు.

# పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలి



**అమలాపురం, (రాజధాని వార్తలు):** ఉన్నత చదువులకు తొలి మెట్టయిన పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 16వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పదో తరగతి పరీక్షల నిర్వహణపై శుక్రవారం జిల్లా కలెక్టర్ వివరిస్తూ ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు నిర్వహి స్తారన్నారు. పరీక్షలకు కొన్ని రోజులే సమయం ఉండడంతో మంచి మార్కులు సాధించేందుకు విద్యార్థులు కృషి చేస్తున్నారని ప్రణాళికాబద్ధంగా విద్యార్థులను చదివిస్తూ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు చిత్తశుద్ధి అంకితభావంతో కృషి చేయాలన్నారు. గతంలో కంటే ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా ప్రభుత్వం వంద రోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేస్తోందని ఈ నిర్ణయం మంచి ఫలితాలను ఇస్తోందన్నారు. ఈ ప్రణాళిక విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు దోహదం చేస్తోందన్నారు. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవడంతో పాటుగా ఆహార పరంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వసతి గృహ సంక్షేమ అధికారులను ఆదేశించారు. నూరు శాతం ఫలితాలు సాధించేందుకు డిసెంబర్ ఆరవ తేదీ నుండి 100 రోజుల ప్రణాళిక పేరిట విద్యార్థులకు ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తు న్నారన్నారు. దీని ముఖ్య ఉద్దేశం సిలబస్ పూర్తి చేయడం, రివిజన్, బలహీన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉత్తీర్ణత శాతం పెంచడం అన్నారు. పాఠశాలలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రతిరోజు ఒక సబ్జెక్టులో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారని, దీని ద్వారా వారి ప్రగతిని గుర్తించి షైనింగ్ స్టార్లు, రైజింగ్ స్టార్లుగా విభజిస్తున్నారన్నారు. ఏ, బీ గ్రేడు సాధించిన వారిని షైనింగ్ స్టార్లుగాను గుర్తించి. సీ, డీ గ్రేడ్లు వచ్చిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధపెట్టి సంవత్సరాంతం పరీక్షలకు సిద్ధం చేస్తు న్నారన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన తో చదువుపై దృష్టి సారించాలని పదో తరగతి పరీక్షలు జీవితంలో కీలక మలుపన్న విషయాన్ని విద్యార్థులు గుర్తుంచుకోవాలన్నారు.

# విద్యార్థులందరిని "స్కై"లో చేర్చేందుకు గ్యారంటీడ్ ఎఫ్ ఎల్ ఎన్



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మండలంలో నవర, మాధవపట్నం కాంప్లెక్స్ పరిధిలో గల అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు మాధవపట్నం కాంప్లెక్స్ నందు "గ్యారెంటీడ్ ఎఫ్ ఎల్ ఎన్" పై మండల విద్యాశాఖ అధికారి పి పుల్లయ్య ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ప్రధానోపాధ్యాయుడు మురళీకృష్ణ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాం ప్లెక్స్ హెడ్మాస్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ గ్యారెంటీడ్ ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం చాలా ప్రాముఖ్యమైందని దీన్ని ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి పి పుల్లయ్య మాట్లాడుతూ ఈ జి ఎఫ్ ఎల్ ఎన్ ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు అందరూ కూడా తమ స్థాయికి తగ్గట్లు ప్రతి అంశమును చదవడం, రాయడం చెయ్యాలన్నారు. విద్యాశాఖ కమిషనర్ ఆదేశానుసారం ప్రతి పాఠశాలలో ప్రస్తుతం ఉన్న రోల్ అనుసరించి 80 శాతం పైగా స్కైలో ఉండాలని ఆదేశించారు. అంతేకాకుండా స్ట్రీమ్‌లో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారిని కూడా మౌంటైన్ లేదా స్కైలోకి వచ్చేలా గట్టి ప్రయత్నం ప్రతి పాఠశాల ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. వివిధ పాఠశాలలో ఉన్న సిబ్బంది సంఖ్యను బట్టి టీచర్లకు ఇబ్బంది లేకుండా పాఠశాలలో జిఎఫ్ఎల్ కార్యక్రమం అమలవ్వాలని, ప్రతి విద్యార్థి స్కైలో ఉండేలా ప్రయత్నం చేయాలన్నారు. అనంతరం ప్రతి పాఠశాలలో జిఎఫ్ఎల్ఎన్ అమలుపై వ్యక్తిగతంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడి నుండి వారి పాఠశాల యొక్క జి ఎఫ్ ఎల్ ఎన్ రిపోర్ట్‌లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, రెండు కాంప్లెక్స్‌ల సీఆర్పీలు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఅ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికి పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎవ్జానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# వైభవంగా కాశీ వారాహి అమ్మవారు ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు





**కరప, (రాజధాని వార్తలు):** మండల కేంద్రం కరప, కొరిపల్లె పరిధిలో కాకినాడ-రామ చంద్రపురం ప్రధాన రహదారిలో చిక్కాల దొరబాబు నిర్మించిన కాశీ వారాహి అమ్మవారి ఆలయంలో శుక్రవారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా సామూహిక కుంకుమ పూజ కార్యక్రమం వైభవముగా నిర్వహించారు. ఆరుద్ర నక్షత్రం శివుని జన్మ నక్షత్రంగా భావించబడుతుండటంతో ప్రత్యేక పూజలు చేపట్టారు. వారాహి అమ్మవారి ప్రతిమ ఎదురుగా సుమారు 500 మంది ముత్తైదువులు పాల్గొని భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ నిర్వహించారు. ఆల యం ప్రాంగణం భక్తులతో కళకళలాడింది. అర్చకులు చెరుకూరి రవిశర్మ (సుబ్బన్న) నేతృత్వంలో వేదపండితులు మంత్రోచ్ఛారణల మధ్య సామూహిక కుంకుమ పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. ఈ ఏర్పాట్లను ఆలయ ధర్మకర్తలు చిక్కాల దొరబాబు, సుబ్బారావు సోదరులు దగ్గరుండి పర్యవేక్షించారు. వేద మంత్రోచ్చారణల మధ్య అమ్మవారికి విశేష అలంకరణ చేసి ప్రత్యేక ఆరాధనలు చేశారు.

ఈ సందర్భంగా చిక్కాల దొరబాబు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం వారాహి అమ్మవారి ప్రతిమ ఎదురుగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నందున అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేస్తున్నామని చెప్పారు. కుంకుమ పూజలో పాల్గొన్న మహిళా భక్తులకు అనంతరం అన్న ప్రసాదం వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిసర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# “సూర్యఘర్” పథకాన్ని ఉపయోగించుకోవాలి

## - యూనిట్ ప్రారంభంలో డిసిసిబి చైర్మన్, తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీ సామాజిక ప్రజల కోసం ఉచితంగా అందిస్తున్న “సూర్య ఘర్” సోలార్ యూనిట్‌లను ప్రజల సద్వినియోగం చేసు కోవాలని జనసేన జిల్లా అధ్యక్షులు, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్‌లు పిలుపునిచ్చారు. సామర్లకోట పట్టణంలోని కుమ్మర వీధి వద్ద గల తెదేపా నాయకులు గొల్లపల్లి కామ రాజు గృహంలో ఏర్పాటుచేసిన సూర్య ఘర్ సోలార్ విద్యుత్ యూనిట్‌ను శుక్ర వారం వీరు ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల బాబు నిమ్మకాయల రంగనాగ్‌లు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ పేద ప్రజలకు మేలు చేసేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంద న్నారు. దానిలో భాగంగానే ఎలాంటి ఖర్చు లేకుండా పక్క ఇల్లు కలిగి ఉండి ఇంటిపై ఖాళీ స్థలం ఉంటే సోలార్ యూనిట్‌ను పూర్తి ఉచితంగా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ట్రాన్స్కో ఎస్సీ ప్రసాద్ మాట్లాడుతూ ఈ సోలార్ విద్యుత్ వలన ప్రజలకు అనేక ఉపయోగాలు ఉన్నాయన్నారు. గృహాలకు సరి పడా విద్యుత్తును వాడుకున్న పిదప మిగిలిన విద్యుత్తును విద్యుత్ శాఖ కొనుగోలు చేసి వాటి యూనిట్లకు అయ్యే లాభాన్ని లబ్ధిదా రుని ఖాతాలో తిరిగి జమ చేస్తుందన్నారు. అలాగే విద్యుత్ కోత వంటి ఇబ్బందులు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరాను పొందే అవకాశం ఉందన్నారు. తుఫాన్ వంటి ప్రకృతి విపత్తుల



సమయాల్లో సైతం గృహాల్లో విద్యుత్ సరఫరాకు ఆటంకం కలగ కుండా ఈ సోలార్ యూనిట్ ఉప యోగపడుతుందన్నారు. ఎస్సీ ఎస్టీ ప్రజలకు పూర్తిగా ఉచితంగా అందిస్తున్న ఈ పథకాన్ని ప్రజలంతా ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ సం దర్భంగా యూనిట్ను డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు రంగనాగ్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అందుగల మణికుమారి జార్జి చక్రవర్తి, తెదేపా నాయకులు బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి, కంటే జగదీష్ మోహన్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, బలుసు వాసు, తాతపూడి కృష్ణ బాబు, సలాది వెంకటేశ్వ రరావు, అరుణ్ వంశి, గొల్తి సత్యనారాయణ, జనసేన నాయకులు దొమ్మేటి శ్రీనివాసరావు (సరోజ్ వాసు), మంచెం సాయిబాబు, ట్రాన్స్కో ఇఇ ప్రభాకర్, డిఈ కిరణ్, ఏఈ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సత్వర పరిష్కారానికి కృషి

## - ప్రజా దర్బార్‌లో జిల్లా ఉపాధ్యక్షులు రంగనాగ్



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరం పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టనున్నట్టు తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ అన్నారు. పెద్దాపురం నియోజకవర్గం స్థాయిలో సామర్లకోట పట్టణంలోని తెదేపా కార్యాలయంలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఆదేశాల మేరకు పీజీఆర్ఎస్ (ప్రజా దర్బార్) కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. అందిన అన్ని దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిశీలించి తగిన పరిష్కారం అందిస్తామని ముఖ్య అతిధి కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నిమ్మ కాయల రంగనాగ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు బడుగు శ్రీకాంత్, సామర్లకోట మండల అధ్యక్షుడు మూసిరెడ్డి శ్రీరాములు, గౌరవా ధ్యక్షులు ఆడబాల కుమారస్వామి, శ్రీ కుమార భీమేశ్వర స్వామి ఆలయ ఛైర్మన్ కంటే బాబు, స్టేట్ వాణిజ్య విభాగం సెక్రెటరీ యార్లగడ్డ చిన్ని, నూనె రామారావు, పెద్దాపురం తెదేపా మండల అధ్యక్షులు మొయిళ్ళ కృష్ణమూర్తి, ఇతర ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పోటీలు




**సామర్లకోట, (రాజధాని వార్తలు):** జాతీయ సైన్స్ డేను పురస్కరించుకొని విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పదం పెంపొందించి ప్రశ్నించే వైఖరిని సృజనాత్మకతను ప్రోత్సహించేలా స్థానిక పిఎంశ్రీ బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ అయోధ్య రామపురంలో పలు పోటీలు కార్యక్రమాలు రూపొందించినట్లు హెచ్ఎం తోటకూర సాయి రామకృష్ణ తెలిపారు. పాఠశాల విద్యార్థులకు క్విజ్, వ్యాస రచన, డిబేట్, డ్రాయింగ్, సైన్స్ రంగోలి, ప్రాజెక్టుల ప్రదర్శనల ద్వారా విద్యార్థులకు పోటీలను సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విజేతలకు సైన్స్ డే వేడుకల్లో బహుమతులను ఇవ్వ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైన్స్ టీచర్లు సి హెచ్ లక్ష్మీ దుర్గ, జి బాల శైలజ, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan